

విద్యార్థి నరసింహను పరామర్శిస్తున్న మంత్రి సవిత

పర్యవేక్షణా లోపమే శాపం

- 15 నెలలుగా వైద్య పరీక్షలు లేవు
- అనపర్రులో బీసీ హాస్టల్ సంరక్షణ గాలికి

గుంటూరు(విద్య), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న పేద విద్యార్థుల ఆరోగ్యం సంరక్షణ ఎవరికీ పట్టడం లేదు. ఎలా ఉంటున్నారు.. ఏమి తింటున్నారు.. వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటి అన్న విషయం ఎవరూ చూడటంలేదు. ఈ పరిస్థితుల్లోనే పెద నందిపాడు మండలం అనపర్రు బీసీ వసతిగృహంలో 54 మంది విద్యార్థులు అస్వస్థతకు కారణమని తెలుస్తోంది. సంక్షేమాధికారి అదనంగా మరో శాఖ బాధ్యతలతో నిత్యం బిజీ. బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు కనీసం ఒక్కసారి కూడా హాస్టళ్లపై సమీక్ష నిర్వహించలేదు. బీసీ సంక్షేమశాఖలో ఉన్నత స్థాయిలో అధికారి ఎప్పుడూ కార్యాలయంలో కనిపించరు. అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు సైతం ఆమె బాటలోనే నడుస్తూ హాస్టళ్లను గాలికి వదిలేశారు. విద్యార్థుల హాజరు సైతం వంటవాళ్లకు, వాచ్‌మెన్ల అప్పగించి హాస్టళ్ల వైపు ఏ స్థాయి అధికారి కూడా చూడటంలేదు. 15 నెలలుగా జిల్లాలోని వసతిగృహాల్లో విద్యార్థులకు కనీసం సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించలేదంటే అధికారుల అలసత్వం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా విద్యార్థులు ఆస్పత్రి పాలైన తర్వాత అధికారులు హడావిడి చేయడం విమర్శలకు తావిస్తోంది. అనపర్రు హాస్టల్‌లో సమస్యలు గుర్తించి జిల్లా అత్యున్నత అధికారికి విద్యార్థి సంఘాలు వినతిపత్రం అందజేసినా అది బుట్టదాఖలైంది. ఫలితంగానే తాజాగా విద్యార్థులు అస్వస్థత బారిన పడ్డారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

కుదుటపడ్డాకే విద్యార్థుల డిశ్చార్జి

టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి సవిత ఆదేశాలు

గుంటూరు మెడికల్, మంగళగిరి సిటీ: గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యాకే డిశ్చార్జి చేయాలని మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వితో మంత్రి శనివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిశ్చార్జి అయిన విద్యార్థులతో పాటు హాస్టల్‌లో ఉన్న మిగిలిన విద్యార్థులను వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతపై తీసుకున్న చర్యలు గురించి డీబీసీడబ్ల్యూవో మయూరిని అడిగి తెలుసుకున్నారు. అన్నపర్రు లాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎయిమ్స్‌లో విద్యార్థిని పరామర్శించిన మంత్రి సవిత

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న నరసింహను మెరుగైన వైద్యం కోసం మంత్రి ఆదేశాలతో అధికారులు ఎయిమ్స్‌లో చేర్పించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న నరసింహను మంత్రి సవిత పరామర్శించి, విద్యార్థి తల్లిదండ్రులు గురవయ్య, సుజాతలను ఓదార్చారు. విద్యార్థి ఆరోగ్యం మెరుగుపడే వరకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

సీఎం చంద్రబాబు సమీక్ష

అన్నపర్రు బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు కలుషిత ఆహారం కారణంగా ఆస్పత్రిపాలైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రి సవిత, సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. విద్యార్థులు ఆరోగ్యపరంగా పూర్తిగా కోలుకునే వరకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేయవద్దని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని వసతిగృహాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు.



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులు

మీ నిర్లక్ష్యం వల్లే.. ఈ దుస్థితి

- బీసీ సంక్షేమ శాఖ డీడీపై తల్లిదండ్రుల ఆగ్రహం



సభలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పెమ్మసాని, వేదికపై మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి

వారు అప్పులు తెస్తే.. మేం ఆదాయం సాధిస్తున్నాం

- తెనాలిలో మురుగునీటి శుద్ధి ప్లాంటు ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

తెనాలి అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తే తమ ప్రభుత్వం అప్పులు చేసినా అవి తీరేలా ఆదాయం సాధించేందుకు పరిశ్రమలను తెప్పిస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తెనాలిలోని పూలే కాలనీ వద్ద రూ.30.06 కోట్లతో నిర్మించిన 30ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి ప్లాంటును శనివారం రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లతో కలిసి పెమ్మసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పెమ్మసాని మాట్లాడుతూ 2017లో టీడీపీ ప్రభుత్వం ప్లాంటు అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేయించి మొదలు పెడితే వైసీపీ ప్రభుత్వం దానిని పట్టించుకోకుండా వదిలి వేసిందంటే ఆ పాలనను అర్థం చేసుకోవాలన్నారు. మురుగు నీరు పొలాల్లోకి పోతే పంటలు కలుషితమై జబ్బులు వస్తాయని, ఆ పరిస్థితిని నివారించేందుకు ప్లాంటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరికి ఉపయోగపడేలా నిర్ణయాలు తీసుకునేది కూటమి ప్రభుత్వమేనన్నారు. రహదారులు మెరుగు పడ్డాయని, రైల్వే స్టేషన్ అభివృద్ధి శరవేగంతో సాగుతుందన్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలను కూడా బాగు చేస్తున్నామని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రోజూ పట్టణంలో వచ్చే 2.08 కోట్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసి పొలాలకు అందించేందుకు ప్లాంటు దోహదపడుతుందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు, కౌన్సిలర్ రత్నకుమారి, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఈఈ సురేష్, డీఈ శివరామకృష్ణ పాల్గొన్నారు.

అధునాతనంగా రైతుబజార్

కుందులరోడ్డులో త్వరలో నిర్మాణం



కుందుల రోడ్డులో మ్యాప్ పరిశీలిస్తున్న మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర ప్రజల సౌకర్యార్థం బృందావన్ గార్డెన్స్ కుందులరోడ్డులో అధు నాతన వసతులతో రైతుబజార్ నిర్మాణం చేస్తామని మేయర్ కోవెల మూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కుందులరోడ్డులోని రైతుబజార్‌ని వారు పరిశీలించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన రైతు బజార్ నిర్మాణానికి ఇప్పటికే మార్కెటింగ్‌శాఖ నిధులు మంజూరు చేసిందన్నారు. సెల్లార్ పార్కింగ్‌తో రెండు అంతస్తులు ఉండేలా, దుకాణాలు విశాలంగా ఉండేలా నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ పర్యటనలో సీపీ రాంబాబు, ఏసీపీ రెహ్మాన్, మార్కెటింగ్‌శాఖ ఏడీ సత్యనారాయణచౌదరి, కార్పొరేటర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ రైతుబంధు

- అన్నదాతలకు మరింత మేలు



గతంలో రూ.140 కోట్లు రుణాలు

రైతుబంధు పథకం కింద 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏడాదికి దాదాపు రూ.140 కోట్లు రుణాలను అన్నదాతలకు ఇచ్చింది. రైతులకు ఇచ్చే రుణాలపై తొలి ఆరు నెలల పాటు ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేకుండా రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. ఆరు నెలలు తర్వాత నుంచి దిగుబడులను అమ్ముకునేంత వరకు రైతులు 12 శాతం వడ్డీ చెల్లించేవారు. రుణ సౌకర్యం లక్ష వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం అవకాశం కల్పించింది.

28 యార్డులు.. రూ.60 కోట్లు లక్ష్యం

బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో మొత్తం 28 వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో గిడ్డంగులు ఉన్నాయి. ఆయా యార్డుల పరిధిలో రైతుబంధు పథకాన్ని ఈ ఖరీఫ్ దిగుబడులు వచ్చే సరికి ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు జిల్లాల పరిధిలో ప్రస్తుతానికి దాదాపు రూ.60 కోట్లు రుణాలను ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇప్పటికే మండలాల వారీగా వచ్చే పంట ఉత్పత్తులను అంచనా వేస్తున్న మార్కెటింగ్ అధికారులు రైతులకు ఎంతమేర రుణాలు ఇవ్వాలి.. దిగుబడుల నిల్వలకు గిడ్డంగుల్లో సౌకర్యాలపై కసరత్తు చేస్తున్నారు.

- దిగుబడుల నిల్వపై రుణ సౌకర్యం పథకం పునరుద్ధరణకు ప్రభుత్వ నిర్ణయం
- ఖరీఫ్ దిగుబడుల నాటి నుంచే అమలుపై కసరత్తు
- రైతులకు మేలు చేసే పథకాన్ని నిలిపేసిన వైసీపీ ప్రభుత్వం

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

ప్రకృతి వైపరీత్యాలు.. తెగుళ్లను అధిగమించి అష్టకష్టాలు పడి సేద్యం చేసి మంచి దిగుబడులు వచ్చేనాటికి మార్కెట్‌లో సరైన ధర లేకపోతే అన్నదాత పడే వేదన అంతాఇంతా కాదు. ఒక వైపు పెట్టుబడుల కోసం అధిక వడ్డీకి తెచ్చిన అప్పులు తరుముతుంటే గత్యంతరం లేని పరిస్థితుల్లో దిగుబడులను అయినకాడికి అమ్ముకుని నష్టాలు మూటగట్టుకోవడం రైతులకు పరిపాటిగా మారుతోంది. ఈ పరిస్థితి మారాలని 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టింది. దిగుబడుల సమయంలో బహిరంగ మార్కెట్‌లో రైతు ఆశించిన ధరలేకపోతే ఉత్పత్తులను మార్కెట్ యార్డు గోదాముల్లో నామమాత్రపు అద్దెకు నిల్వ చేసుకునే సదుపాయం కల్పించడంతో పాటు సదరు పంటకు మార్కెట్ విలువలో 75 శాతం రుణం రూపంలో ప్రభుత్వం (మిగతా 6వ పేజీలో)



రైతుబంధు అమలయ్యే యార్డులు

బాపట్ల జిల్లా: రేపల్లె, కూచినపూడి, పర్చూరు, అద్దంకి, బాపట్ల, వేమూరు, చీరాల, సంతమాగులూరు

పల్నాడు జిల్లా: వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, క్రోసూరు, గురజాల, రొంపిచర్ల, ఈపూరు, దుర్గి, పిడుగురాళ్ల, నరసరావుపేట, దాచేపల్లి, పెదకూరపాడు

గుంటూరు జిల్లా: గుంటూరు, తెనాలి, పొన్నూరు, దుగ్గిరాల, తాడికొండ, మంగళగిరి, ఫిరంగిపురం, ప్రత్తిపాడు

పింఛన్ల.. పునః పరిశీలన

- వైకల్య బాధితుల పరీక్షలకు షెడ్యూల్
- అనర్హతకు సంబంధించి 2,932 మంది అప్పీల్
- జీజీహెచ్, తెనాలి ఆస్పత్రుల్లో సదరం క్యాంపులు

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అంగవైకల్యం తక్కువగా ఉండటం, 100 శాతం లేవలేని స్థితి సర్టిఫికెట్లు ద్వారా పింఛన్లు పొందుతన్న లబ్ధిదారుల వైకల్యాన్ని పునః పరిశీలన చేసే ప్రక్రియని ప్రభుత్వం ప్రారంభించింది. వారంలో మూడు రోజులు సదరం క్యాంపులు నిర్వహించి తిరిగి వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తూ సర్టిఫికెట్లను జారీ చేయనున్నది. ప్రభుత్వ పని దినాల్లో బుధ, గురు, శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహిస్తారు. సదరం క్యాంపులను గుంటూరు జీజీహెచ్, తెనాలి జిల్లా ఆస్పత్రిలో మాత్రమే నిర్వహిస్తారు. జిల్లాలో 2,932 మందికి తమ పింఛన్ల అనర్హతకు సంబంధించి అప్పీల్ చేసుకున్నారు. వీరికి రీ-అసెస్‌మెంట్ షెడ్యూల్ ఇచ్చి పరీక్షలు నిర్వహించనున్నారు. వీరిలో 1127 మందికి షెడ్యూల్‌ని ప్రకటించారు. మిగతా 1805 మందికి ఇంకా రీ-అసెస్‌మెంట్ షెడ్యూల్ చేయలేదు. వైసీపీ హయాంలో అనర్హులు కూడా విచ్చలవిడిగా పింఛన్లకు అర్హత పొందారు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇస్తారు. 100 శాతం మంచానికే పరిమితమైనన వారికి రూ.15 వేల అందుతుంది. దీంతో చాలామంది నడిచే స్థితిలో ఉండి కూడా బెడ్‌రెస్టు అని డాక్టర్లను మేనేజ్ చేసుకుని అప్పట్లో సర్టిఫికెట్లు పొంది పెన్షన్ తీసుకుంటున్నారు. వీటిపై ఫిర్యాదులతో ప్రభుత్వం పింఛన్ల రీ-వెరిఫికేషన్ చేయాలని ఆగస్టులోనే నిర్ణయించింది. అయితే వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత పింఛన్ పంపిణీ కొనసాగిస్తూనే పునర్‌పరిశీలన చేపట్టింది. క్యాంపులలో వైద్య పరీక్షల అనంతరం వైకల్యాన్ని 100 శాతం కచ్చితత్వంతో నిర్ధారించి ఆ మేరకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. 40 శాతం లోపు వైకల్యం ఉన్న వాళ్ల పింఛన్లు కోల్పోతారు. 40 శాతం కంటే పెచ్చు వైకల్యం ఉండి 100 శాతం బెడ్ రెస్టు కాకపోయినా రూ.15 వేలు పింఛన్ తీసుకొంటున్న వారందరిని రూ.6 వేల కేటిగిరీలోకి రీబ్యాక్ చేస్తారు.

పత్తి.. విలవిల

- ఉసురు తీస్తున్న వర్షాలు
- వీడని వర్షాలతో రైతులకు తీవ్రనష్టం



నీటిలో నానుతున్న పత్తి



వర్షాలకు తడిచి నల్లగా మారిన పత్తి కాయలు

(ప్రత్తిపాడు, ఆంధ్రజ్యోతి)

పత్తి సాగుకు ప్రకృతి సహకరించడం లేదు. అతివృష్టి లేదంటే అనావృష్టితో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరుసగా ఆరేళ్లుగా పత్తి సాగు కలిసిరాక రైతులు తీవ్రంగా నష్టాలను చవిచూస్తున్నారు. ఏ యేటికాఏడు మంచి దిగుబడులు వస్తాయి.. నష్టాల నుంచి గట్టెక్కవచ్చని సాగు చేపడుతున్న రైతుల ఆశ అడియాసగానే మారుతోంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది అయినా కలిసివస్తోందని ఆశించిన రైతులు పత్తి సాగుకు సిద్ధమయ్యారు. అయితే ఖరీఫ్ సీజన్ ఆరంభంలో వర్షాలు కురవక పత్తి సాగు ఆలస్యమైంది. దీంతో ఆగస్టులో విస్తృతంగా పత్తి సాగు చేపట్టారు. సాగు విస్తీర్ణం గత సీజన్ కంటే గణనీయంగా పెరిగింది. పల్నాడు జిల్లాలో 2,18,337 ఎకరాల్లో, బాపట్ల జిల్లాలో 4,575 ఎకరాల్లో, గుంటూరు జిల్లాలో 57,107 ఎకరాల్లో పత్తి సాగైంది. గత ఏడాది కంటే 56,582 ఎకరాల్లో పెరిగింది. అయితే విత్తనం విత్తిన దగ్గర నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పొలాల్లో నీరు నిలిచి పైరు ఉరకెత్తి దెబ్బ తింటోంది. నేల తడి ఆరకముందే వానలు కురుస్తున్నాయి. ఎండ కాయకుండా మబ్బులు కమ్ముకుంటున్నాయి. దీంతో పత్తి పూత రాలిపోతోంది. ఆకులు ఎర్రబారుతున్నాయి. కాయలు నల్లగా మారి రాలిపోతున్నాయి. పచ్చని ఆకులు, తెల్లని దూదితో కళ కళలాడాల్సిన పొలాలు వెలవెల బోతున్నాయి. పైరు ఎండిపోతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వర్షాలతో పాటు వరదలు ముంచెత్తుతున్నాయి. కృష్ణానదికి వరద పోటెత్తుతుండటంతో నదీ పరివాహ ప్రాంతంలో, వాగు సమీపంలోని పత్తి పొలాలు ముంపునకు గురై పూర్తిగా పంట దెబ్బతిన్నది. అటు వరదలు.. ఇటు వర్షాలు పత్తి పంటకు తీవ్ర నష్టం కలిగించాయి.

పత్తి పీకేసి మొక్కజొన్న..

చేతి కందాల్సిన పంట వర్షార్పణం అవుతుండటంతో రైతులు కన్నీటి పర్యం తమవుతున్నారు. పత్తి సాగుకు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి లేదు. దీంతో ఉరకెత్తి ఎండి పోతుండటంతో పత్తి మొక్కలు పీకేసి మొక్కజొన్న సాగుకు రైతులు సమాయత్తమ వుతున్నారు.

ధీమా ఇవ్వని బీమా

పత్తి పంటను వాతావరణ ఆధారిత బీమా పథకంలో కేంద్ర ప్రభుత్వం చేర్చింది. పేరుకే ఈ బీమా ఉందే తప్ప నష్టపోతున్న రైతులను ఆదుకుంటున్న దాఖలాలు లేవు. పత్తి సాగు చేసిన రైతుల్లో 25 నుంచి 30 శాతం మంది రైతులు వాతావరణ ఆధారిత బీమా ప్రీమియం చెల్లించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల పంటకు నష్టం జరిగినప్పుడు సాగుదారులకు ఆర్థిక రక్షణ కల్పించాలి. ఈ ఏడాది సాధారణ వర్షపాతం కన్నా రెండు నుంచి మూడు రెట్ల అధిక వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ గణాంకాలు చెబుతున్నాయి. దీంతో పత్తి పంటకు వాతావరణ బీమా పథకం కింద నష్టపరిహారం చెల్లించాలి. అయితే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వాతావరణ ఆధారిత బీమా పథకం లబ్ధి సాగుదారులకు అందడంలేదు.

భ్రమరాంబ వడ్డాణంలోని బంగారం ఏమైంది?

వాహన పార్శిల్‌కు.. పక్క రాష్ట్రానికి వెళ్లాల్సిందే!


- పిడుగురాళ్ల, నడికూడి రైల్వే స్టేషన్లలో నిలిచిన సేవలు
- హైదరాబాద్, ఇతర ప్రాంతాలు ఉద్యోగులకు ఇబ్బందులు

'స్త్రీ శక్తి' పథకం అమలుపై నిఘా!

- ఆర్టీసీ సర్వీసుల్లో టీటీఐల విస్తృత తనిఖీలు
- కండక్టర్ల సస్పెన్షన్లతో ఆర్టీసీలో కలకలం
- ట్రిప్పులు, సర్వీసులు పెంచాలంటోన్న సిబ్బంది

8లో..

ప్రథమ వర్ధంతి



జననం : 1946

కీ॥శే॥ కొసరాజు వెంకటరాయుడు గారు

మరణం : 22-10-2024

నిడుబ్రోలు, పొన్నూరు మండలం

భార్య : కొసరాజు రాజ్యలక్ష్మి

కుమారులు - కోడళ్ళు :
కొసరాజు గిరిబాబు - శర్వాణి
కొసరాజు కరుణానిధి - హరిత
కొసరాజు మల్లిఖార్జునప్రసాద్ - హిమబిందు

కుమార్తె - అల్లుడు :
తూమాటి పద్మశ్రీ - సురేష్‌కుమార్
మరియు కుటుంబసభ్యులు

సంవత్సరీకము : 12-10-2025 ఆదివారం పొన్నూరు జిబిసి రోడ్డులో ఇండియన్ ఆయిల్ ప్రక్కన గల సజ్జా ఫంక్షన్ హాల్ నందు జరుగును.

పాఠశాలల పరిరక్షణే యూటీఎఫ్ లక్ష్యం

● రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమమే యూటీఎఫ్ లక్ష్యం అని రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నరసరావుపేటలో పల్నాడు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లోని నాలుగు డీఏల్లో రెండు విడుదల చేయాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. పీఆర్‌సీ కమిషన్ నియమించాలని, మెమో 57 అమలు చేస్తూ, 2003 డీఎస్సీ అభ్యర్థులకు సీపీఎస్ రద్దు చేయాలన్నారు. యూటీఎఫ్ పతాకాన్ని జీ విజయ పార్థసారథి, ఎ.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహన రావు నివేదికను ప్రవేశపెట్టారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టీఎస్ఎన్ మల్లేశ్వరరావు, ఎస్కే కాసిం పీరా, జెవీడీ నాయక్, ఎ.భాగేశ్వరి దేవి, ఎం.రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


బొద్దుకూరి చిట్టిబాబు (ఫైల్‌ఫొటో)

బాపట్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టటంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బాపట్ల పట్టణంలోని బైపాస్ రోడ్డులో జరిగింది. పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపిన వివరాలు ప్రకారం.. కర్లపాలెం మండలం బొద్దుకూరివారిపాలేనికి చెందిన బొద్దుకూరి చిట్టిబాబు (45) శనివారం తెల్లవారుజామున సైకిల్‌పై బాపట్ల మండలం చింతావారిపాలెంలో అమ్మమ్మ ఇంటికి వస్తున్నాడు. మచ్చావారిపాలెం బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో చిట్టిబాబు తలకు తీవ్రగాయమై మృతి చెందాడు. పట్టణ ఎస్సై విజయ్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. పేదకుటుంబంలో జన్మించి ఎంటెక్ చదువుకొని అమెరికా వెళ్లిన తమ కుమారుడు అనారోగ్యంతో వచ్చి ఈ విధంగా దుర్మరణం చెందడంతో బోరున విలపిస్తున్నారు. తండ్రి ప్రభాకరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు 87,150 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతో


ప్రకాశం బ్యారేజ దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

పాటు బ్యారేజి ఎగువన ఉన్న మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 1,03,901 క్యూసెక్కుల వరద నీరు శనివారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 87,150 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 9,544, పశ్చిమ డెల్టాకు 7,026 , గుంటూరు చానల్‌కు 181 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

0.9846ఎంయూల విద్యుత్ ఉత్పత్తి

రెంటచింతల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 4 గేట్లను 3 మీటర్ల మేర ఎత్తి 74,232, విద్యుత్ ఉత్పత్తి అనంతరం టెయిల్ రేస్ చానల్ ద్వారా 8,396 మొత్తంగా 82,628 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నారు. ఎగువన సాగర్ ప్రాజెక్ట్ నుంచి 1,00,729 క్యూసెక్కుల నీరు వస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.9846 ఎం.యూల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.50 (పూర్తిస్థాయి) మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 7.080 టీఎంసీలకు సమానం.


నిండుగా టెయిల్ పాండ్ ప్రాజెక్టు రిజర్వాయర్

సవాళ్లను స్థితప్రజ్ఞతతో ఎదుర్కోవాలి

● బాలికా దినోత్సవ సభలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సరిత, చిత్రంలో ఎమ్మెల్యే మాధవి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, భాష్యం రామకృష్ణ, భాష్యం పేరమ్మ

గుంటూరు(విద్య),అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును స్థిత ప్రజ్ఞతతో ఎదుర్కొన్నప్పుడే ఆనందకరమైన జీవితం సొంతమవుతుందని కమిషనరేట్ డీసీపీ సరిత అన్నారు. భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని భాష్యం సమత మమత క్యాంపస్‌లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. యువత జీవితంలో లక్ష్యం ఏమిటో గుర్తించాలని.. దీనిపై స్పష్టత రావాలన్నారు. నేటి ప్రపంచంలో మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న అకృత్యాలు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ జీవితానికి హాని కలిగించే సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ.. క్రమశిక్షణతో లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ప్రసంగిస్తూ మహిళకు గౌరవం ఇంటి నుంచే మొదలవ్వాలని, అప్పుడే వివక్ష సమాజం నుంచి దూరమవుతుందన్నారు. సి.ఎస్.బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత మాట్లాడుతూ ఈ లోకంలో మహిళా శక్తి ఎంతో అద్భుతమైనదన్నారు. ఈ కార్యక్రమంలో పేరమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు భాష్యం పేరమ్మ, భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంత రావు, డైరెక్టర్ సాకేత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

● బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న సమాఖ్య సభ్యులు, ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యే ఆనందబాబు

తెనాలి అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజానికి దిక్సూచి కావాలని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ కోరారు. రామలింగేశ్వరపేటలోని కల్యాణ మండపంలో వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఆయనకు అభినందన సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, రాష్ట్రంలో పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అర్చక సంక్షేమానికి కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ. సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ప్రముఖమైనదన్నారు. వారికి తగిన గౌరవాన్ని, గుర్తింపును కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో టిడ్కో ఇళ్లను నిర్మించి ఇవ్వడమే కాకుండా పెన్షన్లు పంపిణీ చేసిన అంశాన్ని గుర్తు చేశారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిందని, గత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని మరిచిందన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకుల సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద్ సూర్య, సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, గంగాధర్, వేణుగోపాల్, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.

ఆవు కడుపులో 54.7 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలు


ఆవు కడుపులో 54.7 కిలోల ప్లాస్టిక్ కవర్లు వెలికి తీసిన పశు వైద్యుడు యశ్వంత్

కొల్లూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఆవు కడుపులో భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడ్డాయి. శనివారం కొల్లూరు పశు వైద్యశాల డాక్టర్ యశ్వంత్ వివరాల ప్రకారం.. గౌడపాలేనికి చెందిన మార్గాన బాలాజీ నెల క్రితం రేపల్లె నుంచి ఆవు, దూడను కొనుగోలు చేశారు. రెండు నెలల క్రితం ఈనిన ఆవు ఆహారం తీసుకోకపోవడంతో వైద్యులకు చూపించారు. ఆవును పరీక్షించిన వైద్యులు కడుపులో నుంచి 54.7 కిలోల ప్లాస్టిక్ కవర్లు ఉండటం గుర్తించి, తొలగించారు. ప్రస్తుతం ఆవు ఆరోగ్య పరిస్థితి మెరుగుగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

విజ్ఞాన్ వర్సిటీలో 5జీ ల్యాబ్ ప్రారంభం

గుంటూరు(విద్య), అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 5జీ ల్యాబ్ గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ను బీఎస్ఎన్ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ.రాబర్ట్ జె. రవి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు 5జీ సాంకేతికతలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, స్మార్ట్ సిటీస్, లాజిస్టిక్స్, ఈ గవర్నెన్స్ వంటి కీలక రంగాలలో నవీన ఆవిష్కరణలు, అనువర్తనాలను అభివృద్ధి చేసే దిశగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ ఎల్ ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. శేషాచలం, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య పాల్గొన్నారు.


ల్యాబ్ ప్రారంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ జీఎం శేషాచలం, డాక్టర్ లావు రత్తయ్య

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

నాందేడ్ - అనకాపల్లి ప్రత్యేక రైళ్లు

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా నాందేడ్, అనకాపల్లి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు 07037 నాందేడ్ - అనకాపల్లి రైలు ఈ నెల 14 నుంచి నవంబరు 25 వరకు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరి నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు(అర్ధరాత్రి 12.35) మీదగా మరుసటి రోజు ఉదయం 10.15కి అనకాపల్లి చేరుకొంటుంది. 07038 అనకాపల్లి - నాందేడ్ రైలు ఈ నెల 15 నుంచి నవంబరు 26 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 1.15కి బయలుదేరి రాత్రి 8.55కి గుంటూరుకు చేరుతుంది. ఆ తర్వాత సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి మీదగా మరుసటి రోజు ఉదయం 10 గంటలకు నాందేడ్ చేరుకొంటుందన్నారు.

'మన అమరావతి' చిత్ర కళాకృతులకు ఆహ్వానం

గుంటూరు(తూర్పు) అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జనవరిలో గుంటూరులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల్లో 'మన అమరావతి' అనే పేరుతో ప్రదర్శించేందుకు కళాకారుల నుంచి చిత్ర కళాకృతులను ఆహ్వానిస్తున్నట్టు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ చిత్రాలను డిసెంబరు 15లోపు ఎన్ విజయ్‌కుమార్, 202, సత్య హోమ్స్, కనకమేడల కన్వెన్షన్ ఎదురుగా, ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు చిరునామాకు పంపాలని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతి కళాకారునికి ప్రశంసాపత్రం, మహాసభల అభినందన పతకం ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 98495 03860 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

మళ్లీ.. రైతుబంధు

(5వ పేజీ తరువాయి)

అందించింది. ఈ పథకం వల్ల రైతులు మార్కెట్‌లో ఆశించిన ధర వచ్చే వరకు ఉత్పత్తులను నిల్వ చేసుకునేవారు. మొత్తం విలువలో 75 శాతం మేర వడ్డీలేని రుణం అందేది కాబట్టి ఆ మొత్తాలతో అప్పులు సైతం తీర్చుకునే వారు. ఈ పథకం రైతులకు భారీ ప్రయోజనం చేకూర్చింది. వ్యాపారుల సిండికేట్ మాయాజాలానికి కూడా రైతుబంధు పథకం కొంత మేర అడ్డుకట్ట వేయగలిగింది. దీంతో గిట్టుబాటు ధరకే దిగుబడులను అమ్ముకుని రైతులు స్వల్ప లాభాలను అయినా గడించేవారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధు పథకానికి గ్రహణం పట్టించింది. పైగా మార్కెట్ యార్డు గోదాములను ప్రైవేటు వ్యక్తులకు లీజుకిచ్చింది. రైతుబంధు పథకాన్ని కొనసాగించాలని రైతులతో పాటు రైతు సంఘాల నాయకులు కోరినా వైసీపీ పాలకులు పట్టించుకోలేదు. నిల్వ చేసుకున్న దిగుబడులపై రుణ సదుపాయాన్ని రూ.లక్ష నుంచి 2 లక్షల వరకు పెంచుతామని వైసీపీ ప్రభుత్వంలో చేసిన ప్రకటనలు అమలుకు నోచుకోలేదు. పైగా పథకాన్నే పూర్తిస్థాయిలో పడకేయించారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తిరిగి ప్రారంభించాలని ఇటీవల నిర్ణయం తీసుకుంది. పథకం అమలుపై మార్కెటింగ్ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలను కూడా జారీ చేసింది. ఖరీఫ్ దిగుబడుల నాటి నుంచే రైతుబంధు పథకాన్ని రైతులకు అందుబాటులో తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు. రైతుబంధు పథకాన్ని పునరుద్ధరించిన ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ దిగుబడుల వేళ నిల్వలపై ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ.60 కోట్లు రుణాలను ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➺ గుంటూరులోని కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధ సంస్థలో 10th, 50 సం॥పై వయస్సు & డిగ్రీ పూర్తి చేసిన గర్ల్స్ 23 or 28 వయస్సు గల టెలికాలర్స్ కావలెను. సంప్ర॥ 9989909698. AJG-249280

➺ Wanted Office Administrator. Need to Handle office administration and documentation work, Basic bookkeeping and records, Attend customer calls, Data entry and computer - based tasks. Experience Min 2 Years. Con: 8309111286. SJAA-256

➺ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Academic Principal గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము : 25000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు : డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు : 30 నుండి 40 సంవత్సరాలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 91541 52896 SPA-6205

➺ HDFC లైఫ్ కంపెనీ కొరకు Part time / full time అడ్వైజర్స్ కావలెను. శాలరీ + కమీషన్ + ఇన్సెంటివ్స్ + Foreing టూర్స్ & Promotions. Age no bar సంప్రదించండి : 9985666606 AJG-249276

➺ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నందు అపార్ట్మెంట్స్‌లో ఫ్లాట్ మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. సంప్రదించండి : 89774 94977, 9885198678. AJG-249275

➺ దాచేపల్లి దగ్గర పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 20,000/-. రూమ్ ఫ్రీ, భోజనం తక్కువ రేటు. సంప్రదించండి : 8464835928, 7396838129 AJG-239126

➺ పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ జాబ్ చేయండి. ఆర్థికంగా ఎదగండి. రిటైర్డ్, రియల్ఎస్టేట్, టీచర్స్ గృహిణులు, మార్కెటింగ్‌కు అవకాశం. Q:10th /ఇంటర్/డిగ్రీ ✆ 70134 81406 AJB-282

వరుడు కావలెను

➺ వైశ్య (కస్టమైజ్) / 30 / M.Tech / Govt ఉద్యోగి / 5'5 / అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్లి సంబంధాల కొరకు సంప్ర॥ శేట రవినాయుడు (టీచర్) వరువర్షిణి మ్యారేజస్, సెల్ 9392192193 AJO-241164

FUNCTION HALL

➺ శుభవార్త: తాడేపల్లి, నులకపేట సెంటర్‌లో ఉన్న SSSV AC ఫంక్షన్‌హాల్ 100 కార్ల పార్కింగ్, 2 రోడ్స్ సౌకర్యంతో 5700 గజాల స్థలంలో అందరికి అనుకూలంగా ఉంది. ఫంక్షన్ చేసుకునేవారు, ఈవెంట్స్ నిర్వహించేవారు సంప్ర:94935 02289, 99499 11302 AJB-456

అమ్మకము

➺ గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంచైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact : 76709 89630. AJG-249239

➺ కోటి గ్రానైట్స్ - క్లియరెన్స్ సేల్ ! బల్క్ స్టాక్ క్లియరెన్స్ కారణంగా గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక రాయితీలు ! సాయిబాబా రోడ్, కొరిటెపాడు, గుంటూరు. సంప్ర॥ 94402 49796 AJG-248981

రియల్ ఎస్టేట్

➺ గుంటూరు సిటీలో NH-16 కి దగ్గరలో 1000 Sft 2BHK కొత్త ఫ్లాట్ 22 లక్షలు & కంతేరు CRDA గజం 23 వేలు & లాం, జొన్నలగడ్డ CRDA గజం 20 వేలు అన్ని స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 8341839704. AJG-248867

➺ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ఫ్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ఫ్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677. SAAA-956

దసరా స్పెషల్ ఆఫర్
సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఏరియాలో
మంచి వాస్తుతో, క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో 2 & 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్
❖ ఫుల్ ఫినిష్ ❖ రెడీ టు ఆక్యుపై
❖ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు
చదరపు అడుగు కేవలం ₹.2,500/- మాత్రమే
NAVAYUGA
✆97016 89312

➺ 42 లక్షలకే బ్రాడీపేట 2/21లో 65 గజాల G+1 ఇల్లు, కోబాల్‌పేటలో 320 గజాల డాబా, అమరావతి రోడ్డులో ఠాగూర్ రైస్ మిల్ వెనుక 280 గజాల స్థలం అమ్మకం. ✆ 93810 60509 AJB-235836

పొలం అమ్మకము

➺ గుంటూరు - సత్తెనపల్లి 4 లైన్ హైవే కంటెపూడి గ్రామం నలంద ఇంజనీరింగ్ కళాశాల పక్కన 2 ఎకరాల పొలం అమ్మబడును. సంప్ర॥ 9866888668 AJG-249278

వ్యవసాయ భూమి అమ్మకం

➺ బాపట్ల జిల్లా మేదరమెట్ల దగ్గర, దైవాల రావూరు గ్రామంలో 7 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. సంప్ర: 9032582481 / 9908862323 AJH-003432

PLOT FOR SALE

➺ అమరావతి రోడ్డు ఆనుకొని, CRDA అప్రూవల్ వెంచర్, నరుకులపాడులో, W/F స్థలం అమ్మకం, 40.అ.రోడ్డు, 36X59.5=238, గజం 18వేలు, సంప్ర॥ 9030807472. AAA-10154

➺ గుంటూరు, సిటీకి ఆనుకొని ఉన్న పేరేచర్ల NRI కాలేజీ ప్రక్కన ORR కి మధ్యలో AP CRDA ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9959127008 AJG-249279

ఇల్లు అమ్మకము

➺ తెనాలి ఐతానగర్ ఈటీ కాలనీ మెయిన్ రోడ్, 107 Sft. నార్త్ ఫేసింగ్ గల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్ : 9059947294 AJG-249090

FLAT FOR SALE

➺ గుంటూరు అరండల్‌పేట 9/1 లైన్‌లో 650 చ॥అ॥ డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తూర్పు ఫేసింగ్ ఫస్ట్‌ఫ్లోర్‌లో ఆఫీసులకు అనువైనది అమ్మబడును. సంప్ర॥ Ph: 94407 91081 AJG-249353

➺ KL యూనివర్సిటీ దగ్గర, ఆరాధ్య ఆవాస్‌లో 502 & 505, 2 బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ SBI వేలం ద్వారా అమ్మకం, రిజర్వు ధర : 23 లక్షలు. సంప్ర॥ 96030 61724. AAA-10143

అద్దెకు

➺ గుంటూరు శ్రీనగర్ 7/2లోని సెకండ్ ఫ్లోర్ సింగిల్ బెడ్ రూమ్ విత్ అటాచ్డ్ బాత్రూం కిచెన్ అన్ని వసతులతో అద్దెకు కలదు. ఎంప్లాయిస్‌కి మాత్రమే. సంప్ర॥ 9490845713. AJG-248888

➺ గుంటూరు - గోరంట్ల లోని 8వ లైన్, లక్ష్మీ నగర్ (Next Zen school దగ్గర) నివాస గృహము కుటుంబమునకు అద్దెకు కలదు. సంప్ర॥ 93464 46079 AJG-249277

కమర్షియల్

➺ 3BHK ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు / రెసిడెన్షియల్‌గా అద్దెకు కలదు. కార్ పార్కింగ్ సౌకర్యం, బండ్లమూడి కాంప్లెక్స్, అమరావతి రోడ్డు, గుంటూరు. సంప్ర॥ 9490217918, 86398 44228. AAA-10144



సర్వీసెస్

డెంటల్

➺ బృందావన్ డెంటల్ కేర్ లక్ష్మీపురం నుండి రాజేంద్రనగర్ 1వ లైన్, గొట్టిపాటి కళ్యాణ మండపం ఎదురుగా శ్రీ కృష్ణ రెసిడెన్సీ #103 కు మార్చబడినది. కావున గమనించగలరు. సెల్ : 9985113333. AJG-248829

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

బోర్ వెల్స్

➺ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7' & 8' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10313

లీకేజీ సమస్యలా?

➺ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-248896

బిల్డింగ్ డిమాలిష్

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

➺ పాత పెంకుటిల్లు, పాత రేకుల షెడ్లు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥9885016500, 9505121245 AJG-248868

పోయినవి

స్థలం డాక్యుమెంట్స్ పోయినవి

➺ దాసరి ప్రమీలా రాణి అలియాస్ సింగంశెట్టి ప్రమీలా రాణి W/o. దాసరి సురేష్, నాజరుపేట, వంకమామిడి వారి వీధి, తెనాలి, గుంటూరు జిల్లా. నాకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబరు : 1168/1998 (SRO- ఇబ్రహీంపట్నం) గుంటూరు బస్టాండ్ నుండి గోరంట్లకు ఆటోలో వెళ్ళుతున్నప్పుడు నా యొక్క ఒరిజినల్ స్థలం డాక్యుమెంట్ ది. 7-10-2025న పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ నంబర్లకు తెలియజేయగలరు. 9603251799, 9849596950. AJG-249089

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి


సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెబితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

VBIT SCHOOL Door.No.12-9-1/6, Rickshaw Center PRAKASH NAGAR NARASARAOPET Palnadu Dt., A.P. ✆9000979009 ✆9985882555 vbitnrt@gmail.com www.vbitsc.in
WALKIN INTERVIEW At Prakash Nagar Campus
From: 08th to 14th OCT 2025 Time: 9:00 am. to 5:00 pm.
JOIN THE LEADING INSTITUTION WITH A LEGACY OF MORE THAN 12 YEARS IN THE FIELD OF EDUCATION INVITES COMMITTED, PASSIONATE EDUCATORS TO BUILD A LONG TERM CAREER WITH THE INSTITUTION FOR REWARDING PERFORMANCE.
To Work at any of our Branches and also Newly Launching Branches
New Branches: RAMIREDDYPET, NARASARAOPET KOTHAPET, VINUKONDA

S.No.	Name of the Post	Subjects & Qualifications	CTC (in Lakh)
1	CBSE / STATE HIGH SCHOOL TEACHERS To Teach Classes 6th to 10th	Mathematics, Physics & Chemistry (PG & B.Ed. / B.Tech. / M.Tech)	₹3 LPA to ₹5 LPA
2	CBSE / STATE HIGH SCHOOL TEACHERS To Teach Classes 6th to 10th	Telugu, Hindi, English, Maths, P.S., N.S. & Social (B.Ed /B.Tech. / M.Tech. / P.G.)	₹1.5 LPA to ₹3.5 LPA
3	PRIMARY SCHOOL TEACHERS To Teach Classes 1st to 5th	Telugu, Hindi, English, Maths, Science, Social (B.Ed or D.Ed / B.Tech. / P.G.)	₹1.2 LPA to ₹2 LPA
4	PRE-PRIMARY SCHOOL TEACHERS To Teach Classes Nursery to UKG	Telugu, Hindi, English, Maths, E.V.S. (D.Ed or B.Ed / B.Tech. / P.G.)	₹1.0 LPA to ₹1.5 LPA
5	NON TEACHING STAFF PET, Wardens, Floor Incharges, Accountants, computer operators	D.P.Ed / B.P.Ed / M.P.Ed / Any Graduation (2 Years Experience)	₹80 K to ₹1.2 LPA

*** RIGHT PLACE FOR BRIGHT CARRIER ***

MUNICIPAL CORPORATION:: GUNTUR

Roc.No.500937/2025/HD/GMC Date: 7.10.2025

REQUEST FOR PROPOSAL (RFP) POSTPONED

Guntur Municipal Corporation is inviting proposals from registered and active Self-Help Groups (SHFs) for engagement in Garbage Collection from Commercial Establishments on Revenue Sharing basis for 5-Zones.

The interested SHGs, who is having financial capability and technical competency to perform this assignment may be offered their bid details and the Request for Proposal Documents may be collected from the office of Guntur Municipal Corporation by paying Rs.5,000/- for each zone which is Non-refundable in the form of DD drawn in favour of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Guntur.

S.No.	Description	Date & Time
1	RFP issue End Date & Time	2:00 PM-17.10.2025
2	RFP document Receiving closing Date & Time	4:00 PM-18.10.2025
3	Opening of Technical Bids Date & Time	5:00 PM-18.10.2025

Any Other details contact O/o. SE, Guntur Municipal Corporation in Working hours.

Contact Mobile No.9849908395; se.gunturcorp@gmail.com

Sd/- Commissioner, Municipal Corporation, Guntur.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్ అన్సారియా

అన్నపర్రు విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్

గుంటూరు మెడికల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థులను శనివారం కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రమణ యశస్వి కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులకు, అత్యవసర చికిత్సల కోసం వచ్చే ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్యులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, వివిధ విభాగాల్లో మరమ్మతులకు గురైన పరికరాలు ఉంటే వాటిని కూడా ఉపయోగంలోకి తీసుకుని రావాలని అన్నారు. అనంతరం వివిధ వార్డుల్లో చికిత్సలు పొందుతున్న రోగులను కలెక్టర్ అన్సారియా కలసి వారికి అందుతున్న వైద్యసేవల తీరును అడిగి తెలుసుకున్నారు. కాగా, అనపర్రు వసతిగృహంలో విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారని జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ అధికారి చెన్నయ్య తెలిపారు. జిల్లాలో ఉన్న 33 వసతి గృహాలకు గాను, 24 వసతి గృహాల్లో ఇప్పటికే నీటి నమూనా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మిగిలిన వసతి గృహాల్లో కూడా నీటి నమూనా పరీక్షలు పూర్తి చేస్తామని ఆయన కలెక్టర్‌కు వివరించారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు

డీఈవో పూల్ పండితులకు పదోన్నతులు హర్షణీయం

గుంటూరు(విద్య), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): డీఈవో పూల్‌లో ఉన్న భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పండిత పరిషత్ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక లక్ష్మీపురంలోని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.సాంబయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో రాష్ట్రవ్యాప్తంగా 10,224 మంది భాషా పండిత పోస్టులన్నింటినీ స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించారని ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మిగిలిన వారికి పదోన్నతులు కల్పించడం హర్షణీమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

● మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ

గుంటూరు(విద్య), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలని అప్పుడే సమాజంలో వారు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో ఎన్జీవో కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపూడి మోహన్ రావు అధ్యక్షత వహించారు. డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ విద్య బోధనలో అనుసరిస్తున్న విధానాల్లో రోజు రోజుకు సరికొత్త మార్పులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తేనే భవిష్యత్తులో మెరుగైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ఎస్ఆర్ఐ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు ప్రసంగిస్తూ విద్యార్థులకు ప్రతిరోజు నీతి కథ చెప్పిన తర్వాత పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు ఇది మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని, వారి చేతుల్లోనే భావి భవిష్యత్తు ఉందన్నారు కార్యక్రమంలో సోమ సురేందర్‌రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ

జేఎన్‌టీయూ వీసీగా వెంకట సుబ్బారావు నియామకంపై హర్షం

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ ఉపకులపతిగా రజక సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ వీ.వెంకట సుబ్బారావును నియమించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ రజక జన సేవా సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర రజక ఉద్యోగుల సంఘం నాయకుడు పులిగడ్డ నారాయణరావు అన్నారు. ప్రొఫెసర్‌గా కొనసాగుతున్న వెంకట సుబ్బారావును కూటమి ప్రభుత్వం వీసీగా నియమించటం సంతోషదాయకమన్నారు.

సీతారామయ్య హైస్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల రోల్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు మంగళగిరిలో నిర్వహించిన 20వ గుంటూరు డిస్ట్రిక్ట్ రోలర్‌స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2025-26 పోటీలలో శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న కార్తికేయ పాల్గొని మూడు బంగారు పతకాలు, 2వ తరగతి చదువుతున్న విద్యార్థులు అధర్వ ఒక బంగారు పతకం, ఒక వెండి పతకం, మనస్విని రెండు వెండి పతకాలు, ఒక కాంస్య పతకం, అర్హ ఒక వెండి పతకం, ఒక కాంస్య పతకం, నాట్యశ్రీ ఒక వెండి పతకం, 8వ తరగతి చదువుతున్న సాయి సహస్రద్ మూడు కాంస్య పతకాలు సాధించినందుకు పాఠశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ శనివారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినం దించారు. పాఠశాలలో ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ చదువులోనే కాకుండా క్రీడలలో కూడా తమ సత్తా చాటడం ఎంతో గర్వించదగిన విషయం అని తెలిపారు. పతకాలు సాధించడానికి శిక్షణనిచ్చిన స్కేటింగ్ శిక్షకులు కె.కార్తీక్, ఇమ్రాన్, జి.శరత్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దోసకాయల దుర్గాశ్యామ్, ప్రైమరీ కో ఆర్డినేటర్ దిల్ జహాన్, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ టి.శ్రీదేవి, ఇన్‌చార్జి కె.హరిప్రియ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సెక్రటరీ పాటిబండ్ల విష్ణువర్ధన్

స్త్రీ సాధికారతే నిజమైన సమాజాభివృద్ధి

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

● శారదానికేతన్‌లో తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



శారదా నికేతన్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్త్రీ సాధికారతే నిజమైన సమాజాభివృద్ధి అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. బ్రాడీపేటలోని శారదానికేతన్ పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంతర్జాతీయ బాలికా దినోత్సవం రోజున ఆరు కొత్త గదుల శంకుస్థాపన జరగడం సంతోషకరమని అన్నారు. బాలికల విద్యాభివృద్ధికి, స్త్రీ సాధికారతకు సమాజం చూపుతున్న బాధ్యతకు ఇది నిదర్శనమన్నారు. స్వాతంత్ర్య యోధులు ఉన్నవ లక్ష్మీనారాయణ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ దంపతులు స్త్రీల కోసం ఒక విద్యాలయం నడపాలని భావించి 1922 నవంబరు 22న శారదానికేతనాన్ని స్థాపించారని చెప్పారు. అందుకే ఇక్కడకు వస్తే తనకు ఓ పవిత్రమైన భావన కలుగుతుందని చెప్పారు. ఆంధ్ర దేశం నలుమూలల నుంచే కాకుండా, పలు నగరాల నుంచి విద్యార్థినులు ఈ పుణ్య స్థలానికి వచ్చి విద్యాభ్యాసం చేస్తుంటారని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

ఐక్యతకు ప్రతీక గ్యార్మీ పండుగ

ఐక్యత, సోదర భావానికి ప్రతీకగా నిలిచే మహబూబ్ సుభాని జెండా పండుగ గ్యార్మీ అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గాజులవారి వీధి కంకరగుంటలో శనివారం జరిగిన గ్యార్మీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదర, సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.

రేపు చలో విజయవాడకు విద్యుత్ జేఏసీ పిలుపు

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సోమవారం చలో విజయవాడ కార్యక్రమానికి విద్యుత్ సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే జేఏసీ జిల్లా చైర్మన్ ఎమ్.వీరాంజనేయులు నేతృత్వంలో దశల వారీగా ఆందోళనలు చేపట్టిన ఉద్యోగులు విజయవాడలో మహా ధర్నా కార్యక్ర మానికి సిద్ధమయ్యారు. పెండింగ్‌లోని డీఏ బకాయిలు చెల్లించాలని, విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబసభ్యులకు పూర్తి వైద్య ఖర్చులు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయటంతో పాటు 12 అంశాలతో కూడిన డిమాండ్లను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో తలపెట్టిన జేఏసీ మహా ధర్నా కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా మేకల రవీంద్రబాబు జన్మదిన వేడుకలు

గుంటూరు(విద్య), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ సామాజిక సేవా తత్పరులు మేకల రవీంద్రబాబు జన్మదిన వేడుకలు గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, గీడుతూరి సత్యం శిఖా బాలు, చుండూరు రామకృష్ణ, నాగరాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మేకల రవీంద్రబాబు, చిత్రంలో గాదె వెంకటేశ్వరరావు తదితరులు

అమరావతిలో మైనార్టీలకు 200 ఎకరాలు కేటాయించాలి

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో మైనార్టీలకు బహుళార్థ సాధక ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని, అందుకోసం 200 ఎకరాలు కేటాయించాలని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లాల్ వజీర్ కోరారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, అందుకోసం మైనార్టీలకు స్కూల్స్, ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కళాశాలలు, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లన్నీ ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో హుస్సేన్, బాజీ మాస్టారు, ఆదం షఫీ, ఖాదర్, జాన్ సైదా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల సంతకాల సేకరణ

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న వైద్య కళాశాలలకు పీపీపీ విధానంపై అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ సంతకాల సేకరణ చేపట్టింది. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి నేతృత్వంలో బృందావన్‌గార్డెన్స్‌లోని కార్యాలయంలో సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రారంభించారు. తొలిగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి సంతకాలు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆధునిక దేవాలయాలైన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయటం దారుణమని అప్పిరెడ్డి విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈచంపాటి ఆచారి, బందా రవీంద్రనాద్, వెలుగూరి రత్నప్రసాద్, బత్తుల దేవానంద్ తదితరులున్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ రాజకుమారి

సామాన్యుడి చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం

● ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ రాజకుమారి

గుంటూరు సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం-2005 సామాన్యుడి చేతిలో ఆయుధం వంటిదని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ రాజకుమారి అన్నారు. శనివారం గుంటూరులోని కృషి భవన్‌లో ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న సిబ్బందికి, రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు జిల్లా మేనేజర్ రాజకుమారి మాట్లాడుతూ, అర్జీదారుడు అడిగిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి తగిన సమయంలో అందజేయాల్సి ఉంటుందని అన్నారు. సమాచారం హక్కు చట్టం ఎలా వినియోగించుకోవాలి అన్న దానిపై ప్రతి ఒక్కరికీ అవగాహనా కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి కార్యాలయంలో సమాచార అధికారి వివరాలు విధిగా ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, ఎన్ఎఫ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా సంగీత, నృత్య ఉత్సవాల ప్రారంభం



కూచిపూడిని ప్రదర్శిస్తున్న కళాకారులు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే సంగీత, నృత్య ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంగీత ఉత్సవాలను డాక్టర్ వి.రాధిక, నృత్య ఉత్సవాలను రాష్ట్ర హైకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ, డాక్టర్ జి.జాహ్నవి ప్రారంభించారు. సంగీత ఉత్సవాల్లో డాక్టర్ కె.మృణాళిని, ఎం. మాధవి కృష్ణ కల్యాణ రాగ వర్ణం, క్షేత్రయ్య పదం వంటి రాగమాలికను శ్రావ్యంగా గానం చేశారు. అనంతరం డాక్టర్ బిందు అభినయ్ శిష్య బృందం నృత్యాభినయం చేసి అభిమానులను అలరించింది. అనంతరం కళాకారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలను సన్మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ పి.విజయ, ఎమ్‌వై.శేషురాణి పర్యవేక్షించారు.

వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసం

● పలుచోట్ల ఏర్పడిన పాట్‌హోల్స్

● వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

● తాత్కాలిక మరమ్మతులు చేసినా నిరుపయోగం



ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం వద్ద దెబ్బతిన్న రోడ్డు



ఐటీసీ కార్పొరేట్ ఆఫీసు వద్ద ఏర్పడిన గుంతలు

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : గత కొద్ది రోజుల నుంచి నిత్యం కురుస్తోన్న భారీ వర్షాలతో నగరంలోని సీసీ రోడ్లు మినహా అన్ని ఛిద్రమయ్యాయి. వర్షం కురిసిన తర్వాత గంటల తరబడి వరదనీరు రోడ్లపై ప్రవహించడం, నిలబడిపోవడంతో బీటీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ఆర్ అండ్ బీతో పాటు నగరపాలక సంస్థకు చెందిన రోడ్లు కూడా ఎక్కడికక్కడ పాట్‌హోల్స్ ఏర్పడ్డాయి. వాటిపై నుంచి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో అవి మరింత పెద్దవైపోయాయి. గుంతలను పూడ్చేందుకు నగర పాలకసంస్థ, ఆర్ అండ్ బీ శాఖలు వెట్‌మిక్స్‌ని వేసి నింపుతున్నప్పటికీ మళ్లీ వర్షం కురవగానే అది కొట్టుకుపోయి పూర్వస్థితికి గుంతలు చేరుకొంటున్నాయి. వర్షాలు తగ్గితే తప్పా శాశ్వత మరమ్మతులు చేపట్టలేమని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.

నగరంలో వాహనాల రద్దీ అధికంగా ఉండే రహదారి జీఎన్‌టీ రోడ్డు. ముఖ్యంగా చుట్టుగుంట నుంచి హిందూ కళాశాల వరకు ఈ రోడ్డు పలుచోట్ల ధ్వంసమైంది. దీనికి ప్రధాన కారణం వర్షం నీరు డ్రెయిన్లలో ప్రవహించకుండా రోడ్డుపై నిలబడిపోవడమే. చుట్టుగుంట, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, మస్తాన్‌దర్గా, హిందూ కళాశాల వెనక భాగంలో బాగా ఛిద్రమైంది. శంకర్‌విలాస్ ఆర్‌వోబీ కూల్చివేత కారణంగా బ్రాడీపేట నాల్గోలైను లో వాహనాల రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ రోడ్డు పైనా పలుచోట్ల వర్షం నీరు ప్రవహిస్తున్నది. దీంతో 14వ అడ్డరోడ్డు, 17వ అడ్డరోడ్డు, కోబాల్డ్‌పేట వద్ద భారీ గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా జరగడం కూడా వాహనదారులను ఇబ్బంది పెడుతున్నది. గుజ్జనగుళ్ళ నుంచి నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ వరకు మెయిన్ రోడ్డులో గుంతలు పడ్డాయి.

ఇదే విధంగా నల్లచెరువు మెయిన్ రోడ్డు, రింగురోడ్డు, ఏటీ అగ్రహారం జీరో లైను, ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు, జీఎంసీ కార్యాలయం ఎదురు, ఇన్నర్‌రింగురోడ్డు, నల్లపాడు, కుందుల రోడ్డులోనూ పాట్ హోల్స్ ఎక్కువ సంఖ్యలో ఏర్పడ్డాయి. జాతీయ రహదారిపై కేవీపీ కాలనీ అప్రోచ్ రోడ్డు, లాలుపురం వైజంక్షన్, ఏటుకూరు రోడ్డు జంక్షన్ వద్ద వరదనీరు రోడ్డుపై ప్రవహించడం వలన పాట్‌హోల్స్ ఏర్పడ్డాయి. భారీ వాహనాలు యూటర్న్ తీసుకొనే కూడళ్లలో రోడ్లు 10 నుంచి 20 మీటర్ల పొడవునా దెబ్బతిన్నాయి. మరోవైపు వర్షాలు ఈ నెలాఖరు వరకు విస్తారంగా కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ నుంచి బులెటిన్‌లు విడుదలౌతున్నాయి. ఈ కారణంగా శాశ్వత మరమ్మతులను చేపట్టలేని పరిస్థితి తలెత్తింది.



సినీప్రైమ్ థియేటర్ వద్ద భారీ పాట్‌హోల్



జీఎంసీ కార్యాలయం ఎదుటే ధ్వంసమైన రోడ్డు

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రః 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614



ఎమ్మెల్యే నసీర్‌ను సన్మానిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థుల పక్షాన నిలవాలి

● తూర్పు ఎమ్మెల్యే నసీర్

● నియోజకవర్గ కమిటీకి నియామక పత్రాలు అందజేత

గుంటూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) నాయకులు విద్యార్థుల పక్షాన నిలవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఆయన టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీకి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యకు అగ్రతాంబూలమిస్తున్నట్లు తెలిపారు. ఎన్నడూలేని విధంగా ఇంట్లోని ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం కార్యక్రమం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. టీచర్స్-పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కల్పించారని తెలిపారు. ఆ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఆచరణీయంగా మారిందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలిగితే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత టీఎన్ఎస్ఎఫ్‌దేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నూతన కమిటీ అధ్యక్షుడు ఐలా నాగ వెంకట శివసాయి పవన్, సభ్యులు వంశీ జోషి, సుందర్, మీరా షరీఫ్, రోహన్ సాయి, అన్విస్ చరణ్, మణి బాబు, అంకబాబు, పవన్ వెంకట చరణ్, సాయి మణికంఠ, మణికంఠ, మహేష్ బాబు, లోకేశ్, జాషువా డానియల్, లక్ష్మీ వసంత కుమార్, చైతన్య, గణేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



వెలగలేటి గంగాధర్‌ను సత్కరిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

గంగాధర్‌కు మంత్రి సత్యకుమార్ సత్కారం

గుంటూరు(తూర్పు), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నగరానికి చెందిన బీజేపీ నాయకుడు వెలగలేటి గంగాధర్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ అభివృద్ధికి, పేద బ్రాహ్మణులను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర పబ్లిసిటీ, లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి, జంధ్యాల సాయిరాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

డీఎస్‌డీవోగా అఫ్రోజ్‌ఖాన్



అఫ్రోజ్ ఖాన్

గుంటూరు (తూర్పు), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో)గా అఫ్రోజ్ ఖాన్ నియమితులయ్యారు. బీఆర్ స్టేడియంలో జిమ్నాస్టిక్స్ కోచ్‌గా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న నరసింహారెడ్డి పల్నాడు జిల్లా, ప్రకాశం జిల్లాలో డీఎస్‌డీవోగా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసరావు బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు.

NOTICE

IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR

E.A. 197/2023 in E.P.21/2017 in O.S. 407/2015

Between:

Shaik Sultan ...Petitioner/D.Hr

And

Kunchala Venkayamma & Others ...Respondents/J.Drs

To,


JDR-1: Kunchala Venkayamma, W/o.Bala Swamy, R/o.New D.No:54-9-2345, 2nd Lane, Venkateswara Colony, Guntur.

పై నెంబరు ఇ.పి.లో 1వ జె.డి.ఆర్ అయిన మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ది.29-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదారోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

వాయిదా తేదీ:29-10-2025

కడియాల శ్రీరాములు (శ్రీరామ్), గుంటూరు సెల్: 984856 0442

ప్రథమ వర్ధంతి నివాళులు



జననం 10-08-1965

మరణం 11-10-2024

కీ.శే. శ్రీ పోలు సాంబశివరావు గారు

A కన్వెన్షన్, అమరావతి రోడ్డు, గుంటూరు

మా నుండి దూరమై నేటికి సంవత్సర కాలమైననూ...
మీ మధురస్మృతుల మా మదిలో మెదులతూనే ఉంటాయి.
మీ పవిత్రాత్మకు శాంతి చేరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
మీ ఆశీస్సుల ఎల్లవేళలా మా అందరిపై ఉండాలని కోరుకుంటూ...

భార్య: పోలు ఉమాదేవి
కుమార్తె: అర్చన - అల్లుడు: సుశాంత్‌రెడ్డి
మనుమలు, మనుమరాండ్రు: కనవ్, కియారా
కుమారుడు: పోలు అరుణ్‌కుమార్, మనుమరాలు: వన్షిత
బావమరిది: తాళ్ళూరి శివప్రసాద్ - చెల్లెలు: రమాదేవి
తోడల్లుడు: నర్రా సాంబయ్య - మరదలు: శివకుమారి (లేటు)
మామయ్య: తాళ్ళూరి హనుమంతరావు (లేటు) - అత్తయ్య: బుచ్చమ్మ (లేటు)

SV ADS @ 9848503336

వాహన పార్శిల్‌కు.. పక్క రాష్ట్రానికి వెళ్లాల్సిందే!

◆ పిడుగురాళ్ల, నడికూడి రైల్వే స్టేషన్లలో నిలిచిన సేవలు

◆ హైదరాబాద్, ఇతర ప్రాంతాల ఉద్యోగులకు ఇబ్బందులు

పిడుగురాళ్ల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పల్నాడు ప్రాంతంలోని పిడుగురాళ్ల, నడికూడి రైల్వేస్టేషన్ల నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విశాఖపట్టణం, విజయవాడ తదితర ప్రాంతాలకు రోజు వందలాది మంది రైలు ప్రయాణం చేస్తుంటారు. పల్నాడు, జన్మభూమి రైళ్ల ప్రయాణికుల్లో సగం మంది పిడుగురాళ్ల నుంచే హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటారు.



పిడుగురాళ్ల రైల్వేస్టేషన్

పిడుగురాళ్ల రైల్వేస్టేషన్‌కు చిలకలూరిపేట, నరసరావుపేట, రొంపిచర్ల, అద్దంకి ప్రాంతాల నుంచి కూడా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు వస్తుంటారు. మాచర్ల, వినుకొండ, రెంటచింతల, గురజాల, దుర్గి, కారంపూడి ప్రాంతాల నుంచి కూడా ప్రయాణికులు వివిధ మార్గాల్లో ప్రయాణించేందుకు నడికూడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. తగినంత ఆదాయం కూడా రైల్వే శాఖకు సమకూరుతోంది. దీంతో సుమారు రూ.40 కోట్లతో పిడుగురాళ్ల, నడికూడి రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పనులు వేగవంతంగా పూర్తవు తున్నాయి. వచ్చే మార్చి నాటికి ప్రారంభిం చేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. అయితే నడికూడి, పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ల నుంచి ద్విచక్ర వాహనాలను పార్శిల్ చేసే సౌకర్యం కొవిడ్ సమయం నుంచి నిలిచిపోయాయి. హైదరాబాద్, విశాఖపట్టణం, తిరుపతి ప్రాంతాలలో పనిచేసే ఐటీ ఉద్యోగులు అనేక మంది పిడుగురాళ్ల, నడికూడి రైల్వే స్టేషన్లలో ద్విచక్ర వాహనాల పార్శిల్ సౌకర్యం లేకపో వడంతో ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ రైల్వేస్టేషన్‌కు వెళ్లి వాహనాలను పార్శిల్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఎక్కువమంది విద్యార్థులు ద్విచక్ర వాహ నాలపైనే హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటి కైనా రైల్వే శాఖ అధికారులు స్పందించి నడికూడి, పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ల నుంచి వా హనాల పార్శిల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రాష్ట్ర భవిష్యత్తే సీఎం చంద్రబాబు ధ్యేయం

◆ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లిపర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : దాతల సహకారంతో కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తే సీఎం చంద్రబాబు నాయుడి ధ్యేయమన్నారు. శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో డాక్టర్ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి కమ్యూనిటీ హాలును రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. జనసేన రాష్ట్ర నాయకుడు, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అలాగే అత్తోటలో నూతన కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మంత్రి నాదెండ్లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇరు కార్యక్రమాల్లో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. చక్రాయపాలెం కమ్యూనిటీ హాలు కాంపౌండ్ వాల్‌తో పాటు కిచెన్ నిర్మాణాలకు రూ.13లక్షల నిధులను సమకూర్చనున్నట్లు తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు విశేష కృషి చేశారన్నారు. చిరంజీవి ఎంపీ నిధుల నుంచి కమ్యూనిటీహాలు అభివృద్ధి కోసం నాడు రూ.25 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపీ నిధుల నుంచి రూ.31లక్షలతో పాటు కల్యాణ మండపానికి సరిపడ తన సొంత నిధులతో గ్రానైట్ వేయించడం జరిగిందన్నారు. చక్రాయపాలెం నుంచి జంపనీ వరకు రోడ్డు, దావులూరు వరకు రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణాలు పరిశీలనలో ఉన్నాయన్నారు. అత్తోటలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమెరికాలో తనతోటి డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్, కల్యాణి ప్రసాద్ అత్తోట గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.45లక్షలు నిధు లు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి నాదెండ్ల మా ట్లాడుతూ.. అత్తోట నుంచి యాదవపాలెం వరకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. అనం తరం కమ్యూనిటీహాలు స్థలదాత అద్దంకి నాగరత్నమ్మను మంత్రులు పెమ్మసాని, నాదెండ్ల, ఎమ్మెల్సీ ఆలపాటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారి, ఇన్‌చార్జి తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు అడపాల నాగేశ్వరరావు, ఎం పీటీసీలు అమ్మిశెట్టి హరికృష్ణ, బి. వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబునాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్ దివ్వెల మధుబాబు, డీసీ వైస్ చైర్మన్ తోట ఏడుకొండలు, సర్పంచ్ నరాలశెట్టి పుట్లమ్మ, టీడీపీ నాయకులు వంగా సాంబిరెడ్డి, దివ్వెల ఏడుకొండలు, దాసరి నరసయ్య, కొఠారు అంజనేయులు, వరికూటి నాగరాజు, అల్లా భక్షు, కుమ్మరి సాల్మన్‌రాజు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి మనోహర్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి, గాదె వెంకటేశ్వరరావు

మీ నిర్లక్ష్యం వల్లే.. ఈ దుస్థితి

● బీసీ సంక్షేమ శాఖ డీడీపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం ● హాస్టల్‌లోని పిల్లలను తీసుకెళ్తామని పట్టు

పెదనందిపాడు,అక్టోబరు, 11(ఆంధ్రజ్యోతి): 'మా పిల్లలను మీకు అప్పగిస్తే.. మీరు ఇలాగేనా చూసుకునేది. మీ కాసుల కోసం మా పిల్లలకు కల్తీ ఆహారం పెట్టి ప్రాణాల మీదకు తీసుకువస్తారా?' అంటూ అన్నపర్రు బీసీ హాస్టల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీసీ హాస్టల్‌లో కల్తీ ఆహారం కారణంగా 54 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన ఘటనపై తల్లిదండ్రులు తీవ్రంగా స్పందించారు. ఇంత జరుగుతున్నా తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడమేమిటంటూ బీసీ సంక్షేమశాఖ డీడీ మయూరిని నిలదీశారు. హాస్టల్ విషయాలను బయటివారికి చెబితే..పిల్లలను కొట్టి బెదిరిస్తున్నారన్నారు. దీంతో వారు భయాందోళనకు గురై ఎవరికీ చెప్పకుండా ఉండిపోతున్నారన్నారు. కనీసం ఉన్నతాధికారులు హాస్టల్‌ను తనిఖీ చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని, ఇప్పటికైనా పిల్లలను తమకు అప్పగించాలని అధికారులపై మండిపడ్డారు. తమ పిల్లలకు ఏమైనా జరిగితే పరిస్థితి ఏమిటంటూ అధికారులను ప్రశ్నించారు. దీనికి గల కారణాలను స్పష్టం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

● కొనసాగుతున్న వైద్య శిబిరం

అన్నపర్రు బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల కోసం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, తహసీల్దార్ హేనాప్రియ, ఎంపీడీవో స్వామిరెడ్డి శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 15 మంది విద్యార్థులకు వైద్యం అందిస్తున్నారు. 9 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.



వైద్యశిబిరం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధికారులు

పిల్లలను ఇళ్లకు పంపించాలి

అస్వస్థతకు గురైన తమ పిల్లలను ఇళ్లకు పంపించాలంటూ వైద్య శిబిరం వద్ద తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. తహసీల్దార్ హేనాప్రియ తల్లిదండ్రులకు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా.. పిల్లలను తీసుకెళ్లాల్సిందేనంటూ పట్టుబట్టి కూర్చున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కుదుట పడిన తరువాతనే పంపిస్తామని, తప్పనిసరిగా తీసుకెళ్లాలనుకుంటే తల్లిదండ్రుల పూచీకత్తుపై మాత్రమే పంపుతామని తెలపడంతో వారు ఇక్కడే ఉంచుతామని తెలిపారు.

హాస్టల్ పరిసరాల్లో పారిశుధ్య పనులు

అన్నపర్రు బీసీ హాస్టల్ పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని డీపీవో నాగసాయికుమార్ ఆదేశాల మేరకు.. పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలో కూడా పారిశుధ్య పనులు చేపట్టి.. ట్యాంకు వాటర్‌ను క్లోరినేషన్ చేయించారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేయరాదని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని గ్రామస్థులకు సూచించారు.

భ్రమరాంబ వడ్డాణంలోని బంగారం ఏమైంది?

పెదకాకాని, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పెదకాకాని భ్రమరాంబ అమ్మవారికి ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి బహూకరించిన 132 గ్రాముల బంగారు వడ్డాణంలో 30 గ్రాముల బంగారం తరుగుదల జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి(జేవీవో) తనిఖీలో వెలుగు చూసింది. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన వెరిఫికేషన్‌లో తరుగుదల విషయం బయటపడగా.. తిరిగి బంగారం చేయిస్తామని చెప్పిన అర్చకులు నిర్లక్ష్యంగా ఉండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి రోజు అమ్మవారికి వడ్డాణం అలంకరించి, భద్రపరచాల్సిన బాధ్యత ఆలయ అర్చకుల మీదే ఉంది. ఈ క్రమంలో వడ్డాణానికి ఉన్న గొలుసులు ఊడిపోయాయి. మధ్యలో వడ్డాణం విరిగిపోయింది. అయినా అర్చకులు ఈ విషయాన్ని ఆలయ ఉప కమిషనర్ దృష్టికి తీసుకురాలేదు. ఆగస్టులో గుంటూరు ఆలయాల జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారి సైదమ్మబాయి పెదకాకాని శివాలయంలో బంగారు ఆభరణాలను తనిఖీ చేశారు. ఈ విషయాన్ని ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్, అర్చకులకు ఆమె తెలిపారు. ఈ క్రమంలో బంగారం తిరిగి చేయిస్తామని నలుగురు అర్చకులు ఉప కమిషనర్ ముందు ఒప్పుకున్నారు. ఈ ఘటనపై వివరణ కోరగా.. బాధ్యతరాహిత్యంగా ఉన్న అర్చకులపై చర్యలు తీసుకుంటామని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు.

లారీ ఓనర్స్, మిర్చి ట్రేడర్స్ వివాదం సశేషం

● ప్రజాప్రతినిధులకు ఇరువర్గాలు తమ వైఖరి నివేదన

● లారీలను అడ్డుకుంటే కొనుగోళ్లు నిలిపేస్తామంటున్న ట్రేడర్లు

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మిర్చి సరుకుల రవాణా విషయంలో లారీ యజమానుల సంఘం, ఎగుమతుదారుల మధ్యన తలెత్తిన వివాదం పరిష్కారం కావడం లేదు. ప్రజాప్రతినిధులు ఇరువర్గాలను వేర్వేరుగా పిలిపించి మాట్లాడినప్పటికీ ఒక అంగీకారం కుదరలేదు. మిర్చి ఎగుమతులకు లారీలను కిరాయికి పెట్టకుండా యూనియన్ నాయకులు ఒత్తిడి చేస్తున్నారు. సోమవారం వరకు లారీలు పెట్టకపోతే యార్డులో మిర్చి కొనుగోళ్లను నిలిపేయాలనే నిర్ణయానికి ట్రేడర్లు వచ్చారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఒక్క రోజు ట్రేడ్ నిలిచిపోయినా రూ.లక్షల్లో నష్టం వాటిల్లుతుంది. అలానే జీఎస్‌టీ రూపంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి చిల్లు పడుతుంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ బోర్డర్‌కు మిర్చి లారీలను రూ.1.30 లక్షల కిరాయికి యజమానులు పెడుతున్నారు. ఇది ఆమోదయోగ్యంగా ఉండటంతో ట్రేడర్లు కూడా భారీ మోతాదులో మిర్చి టిక్కీలను రవాణ చేస్తున్నారు. అయితే దీనిని రూ. 1.70 లక్షలకు పైగా పెంచాలని లారీ యజమానుల సంఘం డిమాండ్ చేస్తోంది. ఇంతకంటే ఎవరైనా తక్కువ కిరాయికి లారీలు లోడింగ్‌కు పెడితే అడ్డుకొంటున్నారు. దీంతో గత పది రోజుల నుంచి మిర్చి ఎగుమతులు సరిగా జరగడం లేదు. ఎగుమతిదారులు కొనుగోలు చేసిన సరుకు కోల్డ్‌స్టోరేజ్‌లు, గోడౌన్లలోనే ఉండి పోయింది.

ఎమ్మెల్యే గళ్లా మాధవి వద్ద ఇప్పటికే ఇరువర్గాలు తమ వాదనలను వినిపించాయి. అయితే ఎవ్వరూ వెనక్కు తగ్గడం లేదు. కిరాయి రూ. 40 వేలు పెంచాల్సిందేనని యూనియన్ నేతలు పట్టుబడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రేపటి రోజున సీజన్‌లో రూ. 2 లక్షలు అడిగినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని ట్రేడర్లు అంటున్నారు. రాష్ట్రంలో మరే వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో లేని యూనియన్ అజమాయిషి ఇక్కడ ఏమిటని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. మొత్తం 17 మంది బ్రోకర్లు మిర్చి యార్డుని శాసించే స్థాయికి చేరారని ట్రేడర్లు ఆరోపిస్తుండగా... ఏడు, ఎనిమిది మంది ట్రేడర్లు తమపై లేనిపోని అబాండాలు వేస్తున్నారని లారీ యజమానులు చెబుతున్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

వసతుల కల్పనకు సమష్టి కృషి జరగాలి : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): శ్రీశారదానికేతన్ కల్పిస్తున్న అవకాశాలను అంది పుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. శనివారం శారదానికేతన్‌లో ఆరు అదనపు గదుల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం వందేళ్ల క్రితమే ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ కృషి చేశారన్నారు. అందులో భాగంగా బాలికా విద్య కోసం 1922లో శ్రీ శారదా నికేతనమును నెలకొల్పి వసతి, భోజన సదుపాయాన్ని కల్పించడం చారిత్రక కర్తవ్యంగా పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. శారదానికేతన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు.. దాతలు సహృదయంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ.. మహిళలకు సరైన అవకాశాలు కల్పించి సమానత్వం వైపు కృషి జరగాలన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. శారదానికేతన్ అభివృద్ధికి దాతల సహరాన్ని వివరిస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ.. 1902 లోనే కందుకూరి వీరేశలింగం స్ఫూర్తితో ఉన్నవ దంపతులు గుం టూరులో వితంతు వివాహం జరిపించారని, స్వా తంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారన్నారు. నాటి దళితుల స్థితిగతులను ప్రతిబింబిస్తూ మా లపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించారన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అత్యున్నత స్థాయి కలిగిన 10 పుస్తకాల్లో మాలపల్లి ఒకటని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ ఉన్నవ దంపతుల జీవిత ఘట్టాలను, శ్రీ శారదానికేతన్ అభివృద్ధి క్రమాన్ని వివరించారు. ఉన్నవ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రమణ బృందం ఆలపించిన దేశభక్తి గీతాలు విద్యార్థులలో ఆలోచనలను రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాలరెడ్డి, జె.కె.సి కళాశాల సెక్రటరీ జాగర్లమూడి మురళీమోహన్, కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, శారదానికేతనము పూర్వ ప్రిన్సిపాల్ కోగంటి శ్రీరంగనాయకి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, పూర్వ కరస్పాండెంట్ జి. శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ పి. కోటి రత్నం, హెడ్ మాస్టర్ ఎన్. ఉషా కుమారి, ఎం. లక్ష్మీ రాధ, సెక్రటరీ పి.సునీత రజిని, ప్రముఖ రచయిత పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పుస్తకావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యే మాధవి తదితరులు

కేఎల్‌యూలో ఘనంగా ముగిసిన సమ్యక్

తాడేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సమ్యక్ వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో వర్సిటీ ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాన్ని సమ్యక్ పేరుతో నిర్వహిస్తోంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలు, వర్సిటీలకు చెందిన విద్యార్థులు 25 వేల మంది రిజిస్టరు చేసుకున్నారని సమ్యక్ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తెలిపారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ముఖ్య అతిథిగా ఎంఫోసిస్ ఇండియా క్యాంపస్ హెడ్ జాషువ డేవిడ్, గౌరవ అతిథిగా హెచ్‌సీఎల్ టెక్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు శివప్రసాద్ హాజరయ్యారు. సినీ గాయని గీతామాధురి ముఖ్య అతిథిగా హాజరై పలు గేయాలను ఆలపించి.. విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో వీసీ డాక్టర్ సారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ వెంకట్రామ్, రాజశేఖరరావు, ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ రాజశేఖరరావు, డాక్టర్ మాధవ్, కన్వీనర్లు డాక్టర్ వి.రాజేష్, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



గేయాన్ని ఆలపిస్తున్న సినీ గాయని గీతామాధురి



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

స్త్రీ శక్తి పథకం అమలుపై నిఘా!

● ఆర్టీసీ సర్వీసుల్లో టీటీఐల విస్తృత తనిఖీలు ● కండక్టర్ల సస్పెన్షన్లతో ఆర్టీసీలో కలకలం ● ట్రిప్పులు, సర్వీసులు పెంచాలంటోన్న సిబ్బంది

గుంటూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేలా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంపై ఆర్టీసీ నిఘా విభాగం రంగంలోకి దిగింది. అమలు తీరు తెన్నులపై నిశితంగా గమనిస్తోంది. పథకం అమలు మాటున ఎక్కడా అవకతవకలకు తావులేకుండా టీటీఐలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల కొందరు కండక్టర్లు పురుషులకు కూడా స్త్రీ శక్తి పథకం కింద జీరో ఫెయిర్ టిక్కెట్లు ఇవ్వడం, వారిని సస్పెండ్ చేయడం ఆర్టీసీలో కలకలం రేకెత్తిస్తోంది. స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుతో మొత్తం 5 కేటగిరీల సర్వీసులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. ఈ పథకంలో భాగంగా బస్సు ఎక్కిన మహిళలకు జీరో ఫెయిర్ టిక్కెట్లను అందజేయాల్సి ఉంటుంది. మహిళా ప్రయా ణికులు తమ ఆధార్ వంటి ఏదైనా గుర్తింపు కార్డులు కండక్టర్‌కు చూపించాల్సి ఉంటుంది. గుర్తింపు కార్డులు చూసి జీరో టిక్కెట్లు అందజేయాలి. బస్సు ఎక్కిన మహిళలకు జీరో ఫెయిర్ టిక్కెట్లను అందజేయాల్సి ఉంటుంది.



విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు

స్త్రీ శక్తి పథకంపై నిఘా పటిష్టం చేసిన అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రధానంగా అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ (టీటీఐ)లు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల నలుగురు కండక్టర్లపై సస్పెన్షన్ వేటు పడిన తర్వాత అటువంటి సంఘటనలు పునరావృతం కావడం లేదని చెబుతున్నారు. అసలు రద్దీ సమయాల్లో పొరపాటుగా జీరో టిక్కెట్లు ఇచ్చారా? లేక కావాలనే నగదు తీసుకొని జీరో టిక్కెట్లు ఇచ్చారా అనే అంశంపై విచారణ కూడా జరుగుతోందని డీపీటీవో విమల పేర్కొన్నారు.

సర్వీసులు, ట్రిప్పులు పెంచాలి

స్త్రీ శక్తి పథకం అమలు తర్వాత బస్సులో ఆక్యుపెన్సీ గణనీయంగా పెరుగుతోంది. గతంలో బస్సుకు 40 నుంచి 50 వరకు టిక్కెట్లు జారీ చేసిన కండక్టర్లు ఇప్పుడు 90 నుంచి 100 మందికి పైనే ప్రయాణికులకు ట్రిప్పు ట్రిప్పుకు జారీ చేయాల్సి వస్తోందని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సర్వీసులు పెంచాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆక్షేపిస్తున్నారు. మరో వైపు ట్రిప్పులు కూడా పెంచడం లేదని, ఫలితంగా ఒక వైపు ప్రయాణికులు, కండక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. టిక్కెట్ల జారీలో ఇబ్బందులు పడుతున్న కండక్టర్లు తీవ్ర మనోవేదనతో విధులు నిర్వహి స్తున్నారని వాపోతున్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

పశ్చిమ డెల్టాకు 7026 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 7026 క్యూసెక్కులనీరు శనివారం విడుదల చేస్తున్నట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 87,150 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి రేపల్లెకాల్వకు 1807 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 637, పశ్చిమకాల్వకు 207, నిజాంపట్నంకాల్వకు 402, కొమ్మమూరుకాల్వకు 3040 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం

మంగళగిరి సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఏపీ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 7వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలు మంగళగిరిలో శనివారం ప్రారంభమయ్యాయి. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి యువతి ఆత్మహత్య

దుగ్గిరాల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలగ్రామం చిలువూరుకు చెందిన షేక్ బీబీ ఆసియా(19), పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆసియా ఈనెల 8వతేదీన విపరీతమైన కడుపునొప్పి రావడంతో తట్టుకోలేక పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు ఆమెను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా శుక్రవారం రాత్రి మృతి చెందింది. చికిత్స పొందుతున్న సమయంలో ఆసియా యిచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటరవి తెలిపారు.

శానిటేషన్ కార్మికులకు జీతాలు పెంచాలి : సీఐటీయూ

తాడేపల్లిటౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ వారికి సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని తాడేపల్లి మండల పాఠశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) తాడేపల్లి మండల గౌరవాధ్యక్షుడు వేముల దుర్గారావు అన్నారు. శనివారం ప్రకాష్‌నగర్ సీఐటియూ కార్యాలయంలో మరియమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దుర్గారావు మాట్లాడుతూ, శానిటేషన్ కార్మికులకు ఇస్తున్న వేతనాలు రూ.6వేలు మాత్రమేనని, అది కూడా రెండు మూడు నెలలపాటు చెల్లించక పోవడం దారుణమని అన్నారు. కార్మికులకు కనీసం రూ.10వేలు ఇవ్వాలని, ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరియమ్మ, చిలుకూరి మేరి ప్రమీల, డి.ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

రేపు మేరీ మాత మందిర వార్షికోత్సవం

ఫిరంగిపురం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేరికపూడి గ్రామంలో గల మేరీ మాత మందిరం 19వ వార్షికోత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఫాదర్ ప్రభు కుమార్, కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. పండగ కార్యక్రమాలలో భాగంగా అభిషిక్త గురువులతో దివ్య పూజా బలి జరుగుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. దివ్య పూజా బలిని ఫాదర్ రాచకొండ రాజు నిర్వహిస్తారని, వాక్యోపదేశకులుగా ఫాదర్ కాలింత సాగర్ ఉంటారని వారు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు వందలాదిగా తరలిరావాలని కోరారు.

ఎస్‌ఆర్‌ఎంలో ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం

తుళ్లూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో నూతనంగా ఎన్‌సీసీ యూనిట్‌ను ప్రారంభించారు. 22వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఏ.ఉదయ్‌కు మార్ ముఖ్యఅతిథిగా హాజరై శనివారం యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్నల్ ఉదయకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తిని పెంచేందుకు ఎన్‌సీసీ దోహదప డుతుందన్నారు. వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరిగేందుకు ఎన్‌సీసీ మార్గం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ బెటాలియన్, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్ అనూప్‌సింగ్, రేవతి, గురుప్రీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఈవో పూల్ పండితులకు పదోన్నతులు హర్షణీయం

గుంటూరు(విద్య), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): డీఈవో పూల్‌లో ఉన్న భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పండిత పరిషత్ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక లక్ష్మీపురంలోని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.సాంబయ్య మాట్లాడుతూ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో రాష్ట్ర వ్యాప్తం గా 10,224 మంది భాషా పండిత పోస్టులన్నింటినీ స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించారని ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మిగిలిన వారికి పదోన్నతులు కల్పించడం హర్షణీమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దూసుకెళ్తున్న ఇసుక టిప్పర్లు

- వేగానికి కళ్లెం వేయలేరా
- లోడుకు మించి అధికంగా ఇసుక తరలింపు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

తాడికొండ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో టిప్పర్ల జోరుతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రోడ్డు మీద నడవాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇసుక వాహనాలతో జనం ఇక్కట్లు పడుతున్నారు. తుళ్లూరు మండల పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను అనేక ప్రాంతాలకు తరలిస్తున్నారు. డ్రైవర్లు వారి ఇష్టారాజ్యంగా టిప్పర్లను నడుపుతున్నారు. తుళ్లూరు నుంచి పెద పరిమి, తాడికొండ, కంతేరు, అడ్డరోడ్డు, పొన్నెకల్లు, బండారుపల్లి, లాం, గోర్లంట మీదుగా గుంటూరు పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తున్న అనేక నిర్మాణాల నిమిత్తం ఇసుకను తరలిస్తున్నారు. దీంతో టిప్పర్ల డ్రైవర్లు స్పీడు గా వాహనాలను నడుపుతున్నారు. ఊరి చివర ఎంత స్పీడులో వస్తున్నారో, ఊళ్లో కూడా అదే విధంగా స్పీడుగా వస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా డ్రైవర్లు వాహనాలను నడుపుతున్నారు. దీంతో ప్రజలు రోడ్డు మీద నడవాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్నా వాహనదార్లు ఇబ్బంది మరి ఎక్కువగా ఉన్నది. అంతేకాకుండా గ్రామంలో స్పీడ్‌తో పాటు ఇష్టం వచ్చినట్లుగా సౌండ్ హారన్లు మోగిస్తున్నారు. సౌండ్ హారన్లతో చెవులు దిబ్బుళ్లు ఎత్తుతున్నాయి. ట్రాఫిక్ కూడా విపరీతంగా పెరిపోయింది. టిప్పర్ల డ్రైవర్లు స్పీడ్‌ను తగ్గించి వాహనాలను నడపాలని ఆయా గ్రామస్థులు కోరుకుంటున్నారు. టిప్పర్లపై పోలీసుల



ఇసుక లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (ఫైల్‌ఫొటో)

పర్యవేక్షణ కొరవడిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన పోలీసులు టిప్పర్ డ్రైవర్ల స్పీడును నియంత్రించాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు. అతివేగాన్ని నియంత్రించాల్సి పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పోలీసులు స్పందించి టిప్పర్ల అతి వేగానికి కళ్లెలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అన్నపర్రు విద్యార్థులకు కలెక్టర్ పరామర్శ



అస్పత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్ అన్సారియా

గుంటూరు మెడికల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థులను శనివారం కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులకు, అత్యవసర చికిత్సల కోసం వచ్చే ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్యులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, వివిధ విభాగాల్లో మరమ్మతులకు గురైన పరికరాలు ఉంటే వాటిని కూడా ఉపయోగంలోకి తీసుకునిరావాలని అన్నారు. అనంతరం వివిధ వార్డుల్లో చికిత్సలు పొందుతున్న రోగులను కలెక్టర్ అన్సారియా కలసి వారికి అందుతున్న వైద్యసేవల తీరును అడిగి తెలుసుకున్నారు. కాగా, అనపర్రు వసతిగృహంలో విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారని జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ అధికారి చెన్నయ్య తెలిపారు. జిల్లాలో ఉన్న 33 వసతి గృహాలకు గాను, 24 వసతి గృహాల్లో ఇప్పటికే నీటి నమూనా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మిగిలిన వసతి గృహాల్లో కూడా నీటి నమూనా పరీక్షలు పూర్తి చేస్తామని ఆయన కలెక్టర్‌కు వివరించారు.

కిట్స్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రెషర్స్‌డేను ప్రారంభిస్తున్న కోయ సుబ్బారావు

వట్టిచెరుకూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వింజనంపాడులోని కిట్స్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు సీనియర్లు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు స్వశక్తి, తెలివి తేటలతో పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా సహకారం అందిస్తామని తెలిపారు. కళాశాల కార్యదర్శి కోయ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ కె. హరిబాబు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ముంపునకు గురవుతున్న పంట పొలాల పరిశీలన



ముంపునకు గురవుతున్న పంట పొలాలను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

తాడేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో తరచూ ముంపునకు గురవుతున్న పంట పొలాలను అధికారులు, స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. తాడేపల్లి మండలంలోని కుంచనపల్లి, మెల్లెంపూడి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, గ్రామాలతోపాటు దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడులోని పంట పొలాలను ఇరిగేషన్, అగ్రికల్చర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు కూటమి సభ్యులు బృందంగా ఏర్పడి పరిశీలించారు. భవిష్యత్తులో ముంపునకు గురవకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు పలు పరిష్కార మార్గాలను అధికారులకు సూచించారు.

అన్ని రంగాల వారికీ మేలు చేకూరేలా కేంద్ర పథకాలు

- యార్డు చైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి

దుగ్గిరాల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లోనూ అందరికీ మేలు జరిగేలా రూ. 42వేల కోట్ల నిధులతో పలు పథకాలను ప్రధాని మోదీ ప్రారంభిస్తున్నారని దుగ్గిరాల యార్డు చైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి అన్నారు. రైతుల సంక్షేమం కోసం మోదీ ప్రారంభిస్తున్న పథకాలను రైతులు, వ్యాపారులు, హమాలీలు స్థానిక పసుపు మార్కెట్ యార్డులో శనివారం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఝాన్సీ మాట్లాడుతూ రైతులకు 1100కు పైగా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వైస్ చైర్మన్ శిరసాని కిషోర్ మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలతోపాటు అన్నిరంగాల్లోని వారికి లబ్ధి చేకూరుతోందన్నారు. యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి జెవీ సుబ్బారావు, పలువురు డైరెక్టర్లు వ్యాపారులు, హమాలీలు పాల్గొన్నారు.

వడ్డేశ్వరం జడ్పీ పాఠశాలలో చేతిరాతపై శిక్షణ



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న అతిథులు

తాడేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): చేతిరాత విద్యార్థుల వ్యక్తిత్వానికి అద్దం వంటిదని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కాకుమాను జోజప్ప అన్నారు. శనివారం పాఠశాలలో ఒక రోజు చేతిరాత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోజప్ప మాట్లాడుతూ ప్రతి రోజూ కొంత సమయం రాత సాధనకు కేటాయిస్తే విద్యార్థి విద్యా ప్రగతి మరింత మెరుగుపడుతుందన్నారు. ప్రసిద్ధ కాలీగ్రాఫర్స్ షేక్ జున్నుసార్, ముజర్ బురహాన్ ప్రధాన శిక్షకులుగా పాల్గొని మాట్లాడుతూ చక్కని చేతిరాత విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ లెక్చరర్ ఎం రామచంద్రారెడ్డి, హిందీ టీచర్ అనీల సుల్తానా, బిఎస్ఎల్ రాజు, కాకుమాను జోజప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాలీగ్రాఫర్స్‌ను సత్కరించి, విద్యార్థులకు పుస్తకాలు అందించారు.

విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ

గుంటూరు(విద్య), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలని అప్పుడే సమాజంలో వారు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో ఎన్జీవో కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపూడి మోహన్ రావు అధ్యక్షత వహించారు. డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ విద్య బోధనలో అనుసరిస్తున్న విధానాల్లో రోజు రోజుకు సరికొత్త మార్పులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తేనే భవిష్యత్తులో మెరుగైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ఎన్ఆర్ఐ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు ప్రసంగిస్తూ విద్యార్థులకు ప్రతిరోజు నీతి కథ చెప్పిన తర్వాత పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు ఇది మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని, వారి చేతుల్లోనే భావి భవిష్యత్తు ఉందన్నారు కార్యక్రమంలో సోమ సురేందర్‌రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు.

నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు సాంబయ్య

పెదనందిపాడు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు దున్న సాంబయ్య కోరారు. మండలంలోని వరగానిలో శనివారం ఆయన మాట్లాడుతూ 13న కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని, 17న మండల కేంద్రాల్లో నల్ల బ్యాడ్జీలతో తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం చలో అమరావతి కార్యక్రమం కూడా చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సాంబయ్య పిలుపునిచ్చారు. అనంతరం పెదనందిపాడు పాతబస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వరగాని ట్రైసర్, పాలెపు రమేశ్, తోడేటి రమేశ్, రాజుపాలెం ఏసుబాబు, సరిమళ్ల నాగరాజు, శ్రీరామ్ పాల్గొన్నారు.

మలినేనిలో ముగిసిన హ్యాకథాన్



హ్యాకథాన్ ముగింపు కార్యక్రమంలో ప్రాజెక్టు రూపకల్పన విజేతలతో పంకజ్ దివాన్ తదితరులు

వట్టిచెరుకూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ మూడో సంవత్సరం విద్యార్థులకు ఐడియా ల్యాబ్ ఏజెంట్ ఐసీఏ-1పై నిర్వహించిన 36 గంటల హ్యాకథాన్ శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మలినేని చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు మాట్లాడుతూ నిష్ణాతులైన సంస్థల ప్రతినిధులతో తరచూ నిర్వహించే హ్యాకథాన్‌లు విద్యార్థుల్లోని సృజనాత్మకత సమస్యల పరిష్కారానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చుదిద్దుతాయన్నారు. ఈ హ్యాకథాన్‌కు జ్యూరీ సభ్యులుగా ఐడియా ల్యాబ్ సీఈవో పంకజ్ దివాన్, స్టాఫ్ ఇండియా మనీష్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ రియల్ పేజీ డైరెక్టర్ హర్నీస్ భట్నాకర్, ఏంజెల్ ఐస్ సీఈవో ఎస్ హిమబిందు పాల్గొని మొత్తం ప్రాజెక్టులను పరిశీలించి ఐదు జట్లను విజేతలుగా ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.అప్పారావు, సీఎస్ఈ హెడ్లు రవి కిరణ్, చార్లెస్ జయరావు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



వైద్య పరీక్షలకు హాజరైన రోగులు

కాకుమాను, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండపాటూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని నిర్వాహకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త యార్లగడ్డ అంకమ్మ చౌదరి తెలిపారు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, యార్లగడ్డ రామయ్య, జయప్రద చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహించిన శిబిరానికి 128 మంది హాజరుకాగా వారికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి 65 మందికి శుక్లాలు అవసమని వైద్యులు సూచించినట్లు ఆయన చెప్పారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

- ఎస్ఐ వెంకట్

మంగళగిరి, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సూచించారు. చినకాకాని ఎన్నారై జంక్షన్ వద్ద శనివారం వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, సేఫ్ డ్రైవింగ్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లి దండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన కోట రాజు కుమార్తె లక్ష్మి వివాహ సందర్భంగా నూతన వధూవరులు లక్ష్మి-అశోక్‌కు మంత్రి నారా లోకేశ్ పంపిన పెళ్లికానుకను అందిస్తున్న గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోటకూర సీతారామయ్య, బండ్లమూడి రాంబాబు, నాయకులు (దుగ్గిరాల, ఆంధ్రజ్యోతి)

బొర్రా రాధాకృష్ణకు చందు అభినందనలు

తుళ్లూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఇంద్రకీలాద్రి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా శనివారం బాధ్యతలు చేపట్టిన బొర్రా రాధాకృష్ణ (గాంధీ)కి తుళ్లూరు మండల బాలయ్య యువసేన అధ్యక్షుడు, నియోజకవర్గ టీడీపీ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. భవిషత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

పాఠశాల భవన శంకుస్థాపనకు పెమ్మసాని రాక

పెదనందిపాడు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అబ్బినేని గుంటపాలెంలో సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న జడ్పీ పాఠశాల నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రానున్నట్లు సంఘనాయకులు తెలిపారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న వల్లభనేని వెంకట్రావు తదితరులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు శనివారం అందజేశారు. 12వ వార్డుకు చెందిన షేక్ నూర్ మహీరకు రూ.54,258, 17వ వార్డుకు చెందిన వీఎల్.లక్ష్మికి రూ.55వేలు, 19వ వార్డుకు చెందిన సువ్వడి చిన్నమ్మకు రూ.42,450 చెక్కులను వెంకట్రావు అందజేశారు. సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి లోకేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఓలేటి రాము, ఇట్టా భాస్కర్, షేక్ చాంద్‌బాష, రాంబాబు, సంజీవరెడ్డి, సైకం సాంబయ్య, దర్శి హరికృష్ణ, తాడిబోయిన గోపి, కొర్రపాటి విజయ్, నిర్మల పాల్గొన్నారు.

కోడి పందేలగుట్టు రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్



కోడిపందాల నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న సీఐ

వట్టిచెరుకూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడి - వింజనంపాడు గ్రామాల మధ్యన పంట పొలాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఎస్‌బీ సీఐ ఆళ్ల హరి శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో వట్టిచెరుకూరు సీఐ రమానాయక్ శనివారం మధ్యాహ్నం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వెంటబెట్టుకొని దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని రెండు కోళ్లు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనపరుచుకున్నారు. దాడుల్లో సీఐతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందం హరి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కాలం చెల్లింది : ఎస్పీ

జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఇక కాలం చెల్లిందన్న విషయం గుర్తించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రత్యేకంగా ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ బృందం అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెడుతుందని, బాధ్యులు ఎంతటి వారైనా వదిలేది లేదని హెచ్చరించారు.

సమాజ మార్పునకు మహిళలు కృషి చేయాలి




ఐద్వా జిల్లా మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీనివాస కుమారి

మంగళగిరి సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళలు సమాజంలో మార్పు కోసం కృషి చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.శ్రీనివాస కుమారి పిలుపునిచ్చారు. మంగళగిరి ఐద్వా కార్యాలయంలో శనివారం ఐద్వా జిల్లా 12వ మహాసభ జరిగింది. మహాసభకు పి.పద్మ, ఎస్.గిరిజ, ఎ.కల్యాణి అధ్యక్షత వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీనివాస కుమారి మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని చెప్పారు. ప్రస్తుత పరిణామాలపై ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ మహాసభలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జీ.అరుణ, ఐద్వా నాయకులు ఎస్.విజయలక్ష్మీ, ఎం.సంధ్య, డి.విజయలక్ష్మీ, సింహాద్రి సుమ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలిగా కె.పద్మ, కార్యదర్శిగా ఎల్.అరుణ, సహాయ కార్యదర్శులుగా ఎస్.గిరిజ, ఎస్.సుమ, ఉపాధ్యక్షురాలిగా డి.శ్రీనివాస కుమారిలను ఎన్నుకున్నట్టు ప్రకటించారు.

నవంబరులో రజక వృత్తిదారులకు చైతన్య తరగతులు

తాడేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రజక వృత్తిదారులకు నవంబరు 1, 2వ తేదీల్లో నెల్లూరులోని జక్కా వెంకయ్య భవనంలో చైతన్య తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బొజ్జా సుబ్బారావు తెలిపారు. శనివారం తాడేపల్లిలో జరిగిన వృత్తిదారుల సమావేశంలో చైతన్య తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. వృత్తిదారులందరూ చైతన్య తరగతులకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో నేతలు పాగోలు శ్రీనివాసరావు, మాచవరం నరసింహారావు, యానాది రావు, బాబూరావు, తాడేపల్లి సాంబశివరావు, వీరాంజనేయులు, శివ, రావు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కరస్పాండెంట్‌గా నరసింహం



వెంకట నరసింహం

మంగళగిరి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా దామర్ల వెంకట నరసింహం నియమితులయ్యారు. ఇటీవల జరిగిన కళాశాల కమిటీ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు పాలకవర్గం అధ్యక్షుడు ఇసునూరి చంద్ర మోహన్ తెలిపారు. ఇప్పటివరకు డిగ్రీ కళాశాల డీన్‌గా ఉన్న నరసింహం ఇప్పుడు సెక్రటరీ, కరస్పాండెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన హైకోర్టు న్యాయవాదిగా, హైకోర్టు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. నరసింహం నియామకంపై పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు ఒక నెల జీతమే జమ

- సీఐటీయూ నాయకుడు ఎం.రవి

తుళ్లూరు అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆగస్టు, సెప్టెంబరు రెండు నెలల జీతాలు పెండింగ్‌లో ఉంటే ఏజెన్సీ ఒక నెలది మాత్రమే చెల్లించిందని సీఐటీయూ నాయకుడు ఎం.రవి తెలిపారు. కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతాలను ఒకేసారి చెల్లించాలని కోరినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోయారు. కార్మికుల అకౌంట్లో ఒక నెల జీతం మాత్రమే జమ చేశారని, సెప్టెంబరు నెల జీతం పెండింగ్ పెట్టారని చెప్పారు. ఆ జీతం కూడా వెంటనే చెల్లించేలా సీఆర్డీఏ ఏజెన్సీపై ఒత్తిడి తేవాలని కోరారు. ఆందోళన చేస్తేనే జీతం చెల్లించే పద్ధతిని ఏజెన్సీ మానుకోవాలని హితవు పలికారు. జీతాల కోసం పట్టుదలగా ఆందోళన చేసిన రాజధాని పారిశుధ్య కార్మికులకు రవి అభినందనలు తెలిపారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

కామన్ జోనింగ్ నిబంధనలపై ప్రజలు సూచనలు అందించాలి

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కామన్ జోనింగ్ నిబంధనలపై ప్రజలు సూచనలు అందించాలని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు కోరారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రాష్ట్రమంతా ఒకే విధమైన జోనింగ్ రెగ్యులేషన్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందు కోసం డ్రాఫ్టులు రూపొందించి గజిట్‌లో ఉంచిందని పట్టణ ప్రజల పరిశీలన కోసం మున్సిపల్ కార్యాలయం, సచివాలయాల నోటీసు బోర్డులలో కూడా ఉంచామన్నారు. ప్రజలు పరిశీలించి డిటిసిపి.ఏపీ మెయిల్‌కు అభిప్రాయాలు పంపాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

సచివాలయ ఉద్యోగుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలి

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని ఉద్యోగుల సంఘం కో-ఆర్డినేటర్ బండికళ్ల సతీష్ చెప్పారు. స్మామాట్ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం డెమోక్రటిక్ ఏపీ గ్రామ సచివాలయ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆత్మగౌరవంతో విధులు నిర్వహించేలా చూడాలని, డోర్ టు డోర్ సర్వీస్ విధానం వెనక్కి తీసుకోవాలని, స్పష్టమైన జాబ్‌చార్ట్ అమలుచేయాలని, సర్వీస్ రూల్స్ రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో సర్వేలను మినహాయించాలని, లైంగిక దాడులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అవగాహన లేని ప్రకటనలు కొన్ని సంఘాలు చేయడం సరికాదని, పెన్షన్ పంపిణీ సమయంలో దీనివలన క్రమశిక్షణ చర్యలకు గురికావాల్సి వస్తోందన్నారు. ఉపాధ్యక్షులు కిరణ్, ప్రధానకార్యదర్శి కిషోర్, దుర్గాప్రసాద్, శ్యామ్యూల్, వెంకటేష్ పాల్గొన్నారు.



ఆర్ఎస్ఎస్ కవాతులో పాల్గొన్న కార్యకర్తలు

చినరావూరులో ఆర్ఎస్ఎస్ గణవేష్

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): చినరావూరు గౌడ రామాలయంలో శనివారం ఆర్ఎస్ఎస్ గణవేష్ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు విభాగ ప్రబోధక్ మన్నవ బాలచంద్రరావు పాల్గొని సందేశం ఇచ్చారు. విజయదశమి ఉత్సవాలను బస్తీల బాధ్యులు సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు. కార్యకర్తలతో పదసంచాలనం నిర్వహించారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. హనుమత్ ప్రసాద్, నటరాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక ఆదివారం బోసురోడ్డులోని నూకల రామకోటేశ్వరరావు కల్యాణ మండపంలో జరుగుతుందని కమిటీ అధ్యక్షుడు దక్షిణామూర్తి తెలిపారు. వేదికను పట్టణం, డివిజన్‌లోని అన్ని శాఖల బ్రాహ్మణులు వినియోగించుకోవాలని కోరారు.

నేడు మాంటిస్సోరి మరియన్ కేర్

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మాంటిస్సోరి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్లీ ఎడ్యుకేషన్ అకాడమీ మరియన్ కేర్‌ను సోమవారం ప్రారంభిస్తామని ప్రిన్సిపల్ జేమ్స్ మోర్లే తెలిపారు. తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

యువతులకు సహాయం

పొన్నూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): నిరుపేద ముస్లిం యువతుల సంక్షేమానికి ఎంఎం యూత్ సహాయమందిస్తుందని ఆ సంస్థ నిర్వాహకుడు షేక్ మొహమ్మద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతలపూడి గ్రామానికి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన పఠాన్ రేష్మ వివాహానికి రూ.5,000 ఎంఎం యూత్ ఆధ్వర్యంలో అందజేశారు. అలాగే పట్టణాలలోని ముబారక్ నగర్ 21వ వార్డుకు చెందిన నిరుపేద ముస్లిం కుటుంబ యువతికి బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

పొన్నూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వైసీపీ ఇన్‌ఛార్జి అంబటి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆరోపించారు. తక్షణమే ప్రజలకు నష్టం జరిగే ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తహసీల్దారు కృష్ణకాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

వీఆర్‌ఏలకు పేస్కేల్ జీతాలు చెల్లించాలి

● సీఐటీయూ డిమాండ్

పెదకాకాని, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పే స్కేల్ జీతాలు చెల్లించాలని వీఆర్‌ఏలు తహసీల్దారు కృష్ణకాంత్‌కి శనివారం మెమొరాండం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు 8 ఏళ్లుగా ప్రభుత్వం జీతం పెంచలేదన్నారు. కనీస వేతనం ఇచ్చి, నైట్ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్వో, అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టులు వీఆర్‌ఏలకు 70 శాతం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కార్యదర్శి సురేష్, ఫకీరయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో శనివారం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారుల బృందం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి స్వచ్ఛ హాస్పటల్‌గా అవార్డు లభించింది. ఈ అవార్డు విశేషాలను ఎమ్మెల్యేకు వైద్యాధికారులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పటల్లో మెరుగైన సేవలు అందించాలని, హాస్పటల్ అభివృద్ధికి కమిటీతో పాటు వైద్యులు కూడా కృషి చేయాలని ఆదేశించారు. వైద్యం కోసం అవసరమైన సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడినట్లు చెప్పారు. ఇప్పటికే నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని సూచించారు. హాస్పటల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ దంపతులు

భక్తిశ్రద్ధలతో జీవధ్వజ సంప్రోక్షణ

పొన్నూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని కాలభైరవ స్వామి ఆలయ జీవధ్వజ సంప్రోక్షణ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణాల్లో శ్రీకాలభైరవ స్వామి ఆలయం జీవధ్వజ సంప్రోక్షణను సాంప్రదాయ రీతిలో అర్చకస్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతులకు అర్చకులు, ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం కాలభైరవాష్టక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ జీవధ్వజ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ఈవో గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షించారు.

హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు శనివారం నాజరుపేట వసతి గృహంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేములపల్లి ప్రియాంక బాల బాలికలను పరీక్షించి మందులు అందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఏ ఆహారమైనా తినే ముందు చేతులను శుభ్రపరచుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే హాస్టల్ సిబ్బందికి, వార్డెన్‌కు తెలియజేయాలన్నారు. కూరగాయలను ఉప్పునీటిలో నానబెట్టి శుభ్రపరిచి వండాలని, వానాకాలం దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని అందించాలని వార్డెన్‌లను కోరారు. మలేరియా యూనిట్ అధికారి ఉమాకాంత్, బాలచంద్రమౌళి, వార్డెన్ ఆదినారాయణ, చెంచయ్య, మరియదాసు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రియాంక

భౌభౌ.. భయం

● వీధి కుక్కల స్వైరవిహారం

● హాస్పిటల్స్‌కు బాధితుల పరుగులు

● పట్టించుకోని అధికారులు



కొల్లిపరలో స్వైరవిహారం చేస్తున్న శునకాలు

కొల్లిపర, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో గ్రామాల ప్రజలు రోడ్లపైకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తమ కేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సిరిపురం, దావులూరిపాలెం, కొల్లిపర, తూములూరు, మున్నంగి, వల్లభాపురం తదితర గ్రామాల్లో కుక్కల బెడద అధికమైంది. పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం కొల్లిపరలో శ్రీ వీరభద్రస్వామికాలనీ, కొత్తబొమ్మువానిపాలెం, బొంతువారి రామాలయం వద్ద వెళ్లే రోడ్డులో కుక్కలు గుంపులు గుంపులుగా చేరి వాహనదారులపై దాడి చేస్తున్నాయి. వారం పది రోజులుగా గ్రామాల్లో 10 నుంచి 15 మందిపై దాడి చేసి కుక్కలు కరవడంతో.. వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. పక్క మండలాల నుంచి కుక్కలను తీసుకువచ్చి కొల్లిపర మండల గ్రామాల్లో వదులుతున్నారని ప్రజల నుంచి ఆరోపణగా ఉంది.

సీహెచ్‌సీలో రేబీస్ వ్యాక్సిన్

కుక్క కాటుతో అప్రమత్తంగా ఉండాలని సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి అన్నారు. కుక్కకాటుకు గురైన సీహెచ్‌ఈలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. కుక్కకరిసిన వెంటనే హాస్పిటల్‌కు వచ్చి వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు.



వైద్యం చేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి



అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

అదనపు భవనం ప్రారంభం

పెదకాకాని, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అదనపు భవనాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి ఈ భవనం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తహసీల్దారు కృష్ణకాంత్, రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్య విజ్ఞాన ప్రదర్శనకు విశేష స్పందన



దంత వైద్య విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు, అధ్యాపకులు

పెదకాకాని, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): తక్కెళ్లపాడు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవాల్లో భాగంగా దంత వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహిస్తున్నారు. దీనికి విశేష స్పందన లభించినట్లు కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు. సుమారుగా 1500 మంది సందర్శించారని, వారందరికీ కూడా దంత వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి ఆవశ్యకతను వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా దంత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.



పూజల్లో పాల్గొన్న భారతీస్వామి

అన్ని రంగాల వారికీ మేలు చేకూరేలా కేంద్ర పథకాలు

దుగ్గిరాల, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లోనూ అందరికీ మేలు జరిగేలా రూ.42 వేలకోట్ల నిధులతో పలు పథకాలను ప్రధాని మోదీ ప్రారంభిస్తున్నారని దుగ్గిరాల యార్డు చైర్ పర్సన్ ఝాన్సీరాణి అన్నారు. స్థానిక పసుపు మార్కెట్‌యార్డులో శనివారం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు, వ్యాపారులు వీక్షించారు. యార్డుకార్యదర్శి సుబ్బారావు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వీవీఐటీయూ విద్యార్థులకు ఉద్యోగాలు

పెదకాకాని, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన 109 మంది విద్యార్థులు ఉత్పత్తి ఆధారిత, సాఫ్ట్‌వేర్ సంస్థలైన కాగ్నిజెంట్ (డిజిటల్ నర్చూర్) డెల్టా ఎక్స్ ఫ్లిస్ట్ ల్యాబ్స్, జెన్ ట్రీ ట్యాబ్స్, టెక్ అవుట్ సొల్యూషన్స్, ఈఫిల్ టెక్ సొల్యూషన్స్, పాలెక్, సెర్వాడ్ వంటి బహుళజాతి సంస్థలలో ఉద్యోగ నియామకాలు పొందారని వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ శనివారం తెలిపారు. వర్సిటీలో ఆగస్టు, సెప్టెంబర్‌లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 2022-2026 బ్యాచ్ విద్యార్థులు రూ. 3 నుంచి రూ. 8 లక్షల వార్షిక వేతనంతో నియామకాలు పొందారని తెలిపారు. మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ వంటి కోర్ విద్యార్థులు 75 మంది ఈఫిల్ టెక్ సొల్యూషన్స్ నందు నియామకాలు సాధించడం సంతోషకరమన్నారు. నియామకాలు పొందిన విద్యార్థులను చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎ. వెంకటేష్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ యు.మాధవయ్య, ప్లేస్మెంట్ బృందం అభినందించింది.



ఉద్యోగ నియామకాలు పొందిన వీవీఐటీయూ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292



కొల్లిపర సమీపంలో రేపల్లె కరకట్టపై ఉన్న ముళ్ళపొదలను జేసీబీతో తొలగింపజేస్తున్న ఎస్ఐ కోటేశ్వరరావు

ప్రమాదాల నివారణకు ముళ్ళచెట్ల తొలగింపు

● ఎస్ఐ కోటేశ్వరరావు

కొల్లిపర, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర సమీపంలో రేపల్లె కరకట్టపై ముళ్ళపొదలు గుబురుగా మారటంతో పాటు తరుచుగా వాహనదారులు ప్రమాదాలకు గురికావటంతో ఎస్ఐ కోటేశ్వరరావు స్పందించి శనివారం జేసీబీతో తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ముళ్ళ చెట్లను తొలగిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రామకోటేశ్వరరావు, కానిస్టేబుల్స్ రామకృష్ణ, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి



మొక్కలు నాటుతున్న క్లబ్ సభ్యులు

తెనాలి అర్బన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకటపూర్ణచంద్ చెప్పారు. అపర కర్మశాలను రూ.28లక్షలతో అభివృద్ధి చేసి ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికి ఉపకరించే కార్యక్రమాలను క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భూతాపం పెరుగుతుందని, దీనిని అరికట్టేందుకు చెట్లను సంరక్షించి విరివిగా మొక్కలు నాటడమే మార్గమన్నారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జీవీ నారాయణ, కన్నెగంటి మురళి, పావులూరి రాంబాబు, ఈదర శ్రీనివాసరావు, న్యాయవాది జగదీశ్వరాంబ, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నృసింహస్వామి ఆలయంలో గాలిగోపురం, కలశ ప్రతిష్ఠ

తెనాలి అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నాజరుపేటలోని శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శనివారం గాలి గోపురం, కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శృంగేరీ విరూపాక్ష పీఠాధిపతి పరమశివానంద భారతీ స్వామి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మమేకం కావడం వల్ల మానసిక చింతన కలుగుతుందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖరరెడ్డి, శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **సంబారి బాబురావు** గారి కుమారుడు **సంబారి భరత్** గారి ఆస్థిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియ చేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ వరకు **సంబారి భరత్** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : ప్రకాశం జిల్లా, మార్కాపురం రి.డి., యర్రగొండపాలెం సబ్ డి. పరిధిలో గల త్రిపురాంతకం మండలం, త్రిపురాంతకం గ్రామ పంచాయితీ మరియు రెవిన్యూ గ్రామములో ఈ రోజు నేను మీకు విక్రయించి సాధీనపరచిన ఆస్థికి వివరములు సర్వే నెం. 148/1బి2 పూర్తి విస్తీర్ణము య. 1-28 సెంట్లలో 241.66 చ॥గ॥ లేక 202.99 చ॥మీ॥ గల డోరు నెం. 8-41 సమీపమునగల ఖాళీ స్థలమునకు హద్దులు కొలతలు **తూర్పు** : 12 అడుగుల వెడల్పు గల రస్తా, **పడమర** : ఈ రోజున నేను పాటిబండ్ల సుబ్బమ్మ గారికి విక్రయించి రిజిష్టరు చేసిన స్థలము, **ఉత్తరం** : కంకణాలపల్లె పోవు రోడ్డు, **దక్షిణం** : ఈ రోజున నేను జల్లి సుబ్బాలు గారికి విక్రయించి రిజిష్టరు చేసిన స్థలము. ఈ హద్దులకు లోనగు తూర్పు నుండి పడమరకు (29) యిరవై తొమ్మిది అడుగులు, ఉత్తరము నుండి దక్షిణమునకు (75) డెబ్బై అయిదు అడుగులు, ఈ కొలతలకు లోనగు 241.66 చ॥గ॥ అక్షరములా రెండు వందల నలభై ఒకటి పాయింటు ఆరు ఆరు చదరపు గజముల ఖాళీ స్థలము మాత్రము. DOC NO : 1184/2015, S.R.O. యర్రగొండపాలెం.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,
న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్ నెం.9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **పస్మిలేటియన పెద బ్రహ్మయ్య** గారి కుమారుడు **పస్మిలేటియన గోవిందు రాజులు** గారి ఆస్థిని తనఖా పెట్టుకొని **పస్మిలేటియన గోవిందు రాజులు** గారు ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ వరకు **పస్మిలేటియన గోవిందు రాజులు** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : గుంటూరు డి. నర్సరావుపేట రి.డి., వినుకొండ సబ్.డి., వినుకొండ మునిసిపాలిటి, వినుకొండ టౌన్ డి.నెం. 312/1-3బి2రు, య.1-52లు, డి.నెం. 326/1-2బి1 రు య. 0-61లు మొత్తం య. 2-13లలో పర్యాయ నగర్‌లో ప్లాటు నెం. 52రు దాఖలా నా విక్రయముల దాఖలా చ.గ. 200-2లలో ఈ రోజున మీకు విక్రయించిన చ.గ. 66-74లు లేక 56-061 చ.మీ.లు ఖాళీ స్థలమునకు హద్దులు **తూర్పు** : ఈ రోజున నేను ప్లాటు నెం. 52రు దాఖలా పస్మిలేటియన శ్రీను గారికి విక్రయించే స్థలము. స్థలము కొలత అ. 53-0లు, **పడమర** : ఈ రోజున నేను ప్లాటు నెం. 52రు దాఖలా పస్మిలేటియన కొండలు గారికి విక్రయించే స్థలము. స్థలము కొలత అ. 53-0లు. **ఉత్తరం** : ప్లాటు నెం. 60రు పాలడుగు రత్నమ్మ గారు విక్రయించిన స్థలము. స్థలము కొలత అ. 11-4లు, **దక్షిణం** : అ. 30-0లు వెడల్పు గల బజారు స్థలము కొలత అ. 11-4లు, ఈ హద్దులు మధ్య గల చ.గ. 66-74లు ఖాళీ స్థలము. DOC NO : 1642/2010, S.R.O. వినుకొండ.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,
న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్ నెం.9030595227, 9848052914.

